




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 2 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 11 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో ఈటల అభిమానుల వీరంగం

లోగోలు, కుర్చీలు, మైకులు ధ్వంసం
మీడియా ప్రతినిధులపై దురుసు ప్రవర్తన

● 2లో



# ఎన్నికల వేళ వెరీ 'హాట్'!

- ఇటు ఎన్నికల హీటు.. అటు మండుటెండలు
- ఈ వేసవిలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు మంటలే
- దేశంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు
- తెలుగు రాష్ట్రాల్లోనూ ఎండల తీవ్రత అధికం
- ఈసారి ఎక్కువ రోజులు వడగాడ్పులు: ఐఎండీ
- రాష్ట్రంలో 43 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- నేడు, రేపు ఆరెంజ్ అలెర్ట్.. వడగాడ్పులు ఎక్కువే



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్)**
సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తరుణంలో భారతదేశం విపరీతమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కోనుంది. ఒక పక్క ఎన్నికల హీటు.. మరో పక్క మండుటెండలు దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయనున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకూ దేశంలో అత్యంత తీవ్ర వేసవి పరిస్థితులు ఏర్పడనున్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ఈ ఏడాది ఎన్నికల 'వేడి'.. సాధారణ ఎన్నికల 'వేడి'కి సమానంగా ఉండనుందని భావిస్తున్నారు..!ల్‌నినో బలహీనపడుతున్నా... దాని ప్రభావం మరో మూడు నెలల వరకూ ఉంటుందన్న వాతావరణ నిపుణుల హెచ్చరికల నేపథ్యంలో జూన్ వరకూ దేశంలో అత్యంత తీవ్ర వేసవి పరిస్థితులు ఏర్పడనున్నాయి. గత నెల రెండో వారం నుంచే దేశంలో ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మార్చి చివరి వారం నుంచి దక్షిణ, మధ్య, పశ్చిమ భారతంలో పలుచోట్ల వడగాడ్పులు వీయడంతోపాటు పగటి ఉష్ణోగ్రతలు 40-42 డిగ్రీల వరకు నమోదవుతుండడంతో ప్రజలు ఠారెత్తిపోతున్నారు. మార్చిలోనే తీవ్రంగా ఉన్న ఎండలు ఏప్రిల్ నుంచి జూన్ వరకూ భరించలేనంతగా ఉండనున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశంలోని అనేక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదుకానున్నాయి. ఇంకా వడగాడ్పులు

మిగతా 2లో..

# వరంగల్ టికెట్ కావ్యకే

**ఖరారు చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం..**
**కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాలపై ఇంకా వీడని సస్పెన్స్**
**ఖమ్మం రేసు నుంచి వైదొలగిన భట్టి నందిని!**



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మరో లోక్‌సభ స్థానానికి అభ్యర్థిని ప్రకటించింది. ఆదివారమే పార్టీలో చేరిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను వరంగల్ అభ్యర్థిగా నిర్ణయించింది. సోమవారం జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆమె పేరును ఖరారు చేశారు. మొత్తం నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండగా.. కేవలం వరంగల్‌కు మాత్రమే ఖరారు చేసి మరో 3 స్థానాలను పెండింగ్‌లో పెట్టారు. కడియం కావ్య తొలుత వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపిక కాగా, ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు

మిగతా 2లో..

# తీహార్ జైలుకు కేజ్రీవాల్..

## 15 రోజులు జ్యుడీషియల్ రిమాండ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్)**
మద్యం పాలసీ కేసు లో ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. లిక్కర్‌స్కామ్‌లో 15 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ సోమవారం ఉదయం తీర్పు వెలువరించింది. ఈ కేసులో మార్చి 22న కేజ్రీవాల్‌ను అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది.

మిగతా 2లో..

## బీఆర్ఎస్ చెప్పేవన్నీ

# అబద్ధాలే

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



● 2లో

## స్మగ్లర్ల మార్గాలపై

# నిఘా పెంచండి

## సీఎస్ శాంతికుమారి



● 2లో

# అబద్ధాలు, కట్టు కథలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న కేసీఆర్

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



● 2లో

# 'కాళేశ్వరం' దోషులెవరో తేల్చండి

విచారణ కమిటీ చైర్మన్ ఘోష్‌ను కలిసేందుకు కోల్‌కతాకు ఇరిగేషన్ అధికారులు




● 2లో

# కవిత కోరినవి ఇవ్వాలి

## రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశం



● 2లో



# ఫోన్ ట్యాపింగ్ కేసు

## రాధాకిషన్‌రావు రిమాండ్ రిపోర్టులో సంచలనాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కీలక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఇటీవల టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును పోలీసులు అరెస్ట్ చేయగా.. తాజాగా, ఆయన రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలను పొందుపరిచారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 2016లో ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్‌రావును నియమించారని, అదే సామాజికవర్గానికి చెందిన అధికారులను

మిగతా 2లో..

# ఎన్నికల వేళ వెరీ 'హాట్'!

సాధారణం కంటే ఎక్కువ రోజులు వీయనున్నాయి. ప్రధానంగా మధ్య భారతం, దానికి ఆనుకుని దక్షిణ, పశ్చిమ, తూర్పున ఉన్న పలు రాష్ట్రాల్లో వేసవి అత్యంత దారుణంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకూ ఎండలు, వర్షాలపై బులెటిన్ విడుదల చేసింది. ఈశాన్య, వాయవ్య భారతంలో కొన్నిప్రాంతాలు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని తెలిపింది. 3నెలల వేసవి సీజన్‌లో దక్షిణ, మధ్య, తూర్పు భారతంలో నెలకు సగటున 3 రోజులు వడగాడ్పులు వీస్తుంటాయని, ఈ ఏడాది మాత్రం 4 నుంచి 8 రోజులు వీయనున్నాయని అంచ నా వేస్తున్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తర కర్ణాటక, ఏపీ, రాజస్థాన్, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తర ఛత్తీసగఢ్‌లలో వడగాడ్పుల ప్రభావం అసాధారణంగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది.

ఆరోగ్యంపైనా ప్రభావం...

ఏప్రిల్ నెలకు సంబంధించి ఎండలు, వడగాడ్పులపై వాతావరణ శాఖ బులెటిన్ విడుదల చేసింది. ఈశాన్య, పశ్చిమ హిమాలయ ప్రాంతాలు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదుకానున్నాయి. మధ్య, దక్షిణ భారతంలో ఎండలు ఎక్కువగా ఉంటాయి. మధ్య భారతం దానిని ఆనుకుని దక్షిణాది రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. కాగా, ఏప్రిల్‌లో దేశంలో సగటు కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే వాయవ్య, మధ్య, దక్షిణ భారతంలో కొన్నిచోట్ల మాత్రం తక్కువ వర్షాలు కురుస్తాయి. ఇదిలావుండగా వడగాడ్పుల సీజన్ ప్రధానంగా వృద్ధులు, పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఈనెల 19వ తేదీ నుంచి దేశంలో ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. కాబట్టి తీవ్ర ఎండలను దృష్టిలో పెట్టుకుని తదనుగుణంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్రా సూచించారు.

# 'కాళేశ్వరం' దోషులెవరో తేల్చండి

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్)**
కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణ లోపాలు, అవకతవకలపై విచారణ జరిపి, బాధ్యులను గుర్తించాలని జ్యుడీషియల్ విచారణ కమిటీని కోరేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. ఈ మేరకు మంగళవారం కోల్‌కతాలో కమిటీ ఛైర్మన్ అయిన జస్టిస్ పినాకి చంద్రఘోషను నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా నేతృత్వంలోని అ?ధికారుల బృందం కలవనుంది. ఇప్పటికే రాహుల్‌బొజ్జాతో పాటు ఈఎన్‌సీ (ఓఅండ్‌ఎం) బి.నాగేంద్రరావు, డిప్యూటీ ఈఎన్‌సీ (పీఅండ్‌ఎం) కె.శ్రీనివాస్ కోల్‌కతాకు చేరుకున్నారు. మంగళవారం అపాయింట్‌మెంట్ ఉండటంతో ఆయన్ను కలిసి, టీవోఆర్ అందించి, కేసును వివరించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి బూర్గుల రామకృష్ణారావు భవన్ (బీఆర్‌కేఆర్)లో విచారణ కమిటీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. మొత్తం ఏడు అంశాల ఆధారంగా విచారణ జరిపి, దోషులెవరో గుర్తించి, జూన్ 30లోపు నివేదిక అందించాలని ఘోష్‌ను అధికారులు కోరనున్నారు.

ఆ ఏడు అంశాలేంటంటే...

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంతో పాటు ప్లానింగ్, డిజైనింగ్‌లో లోపాలు, అవకతవకలు, నిర్లక్ష్యంపై విచారణ చేపట్టాలి

కాంట్రాక్టర్లకు పని అప్పగింత, పనుల అమలు తీరు, అవకతవకలు, ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా కాంట్రాక్టర్లకు పనుల అప్పగింతకు కారకులను గుర్తించాలి

3 బ్యారేజీల్లో ఆపరేషన్ మెయింటెన్స్‌లో నిర్లక్ష్యానికి బాధ్యులైన వారితో పాటు బ్యారేజీలు దెబ్బతినడానికి గల కారణాలను తేల్చాలి

క్వాలిటీ కంట్రోల్, పర్యవేక్షణ కోణంలో నిర్లక్ష్యం, కాంట్రాక్టర్లు/ఏజెన్సీలు, శాఖలోని అధికారుల తప్పిదాలపై విచారణ జరపాలినిబంధనలకు విరుద్ధంగా పనులు పూర్తి చేయడానికి పొడిగింపులు (ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్-ఈవోటీ), పనులు పూర్తయినట్లు కాంట్రాక్టర్లకు సర్టిఫికెట్లు ఇవ్వడం, గడువు కన్నా ముందే బ్యాంకు గ్యారెంటీలను విడుదల చేయడం, కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించడం వంటి అంశాల్లో బాధ్యులైన అధికారులను గుర్తించాలి

కోరిన అన్ని అంశాల్లో బాధ్యులను గుర్తించడం, దానివల్ల ఖజానాపై పడిన ఆర్థిక భారం, ఆర్థిక నష్టాలు, ఏజెన్సీల పాత్రను నిగ్గుతేల్చాలి

ఇంకా ఇతర ఏమైనా అంశాలు ప్రభుత్వం సిఫారసు చేస్తే.. వాటిపై విచారణ చేయాలి

## ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో ఈటల అభిమానుల వీరంగం



ఉప్పల్, ఏప్రిల్ 1 : మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పై హుజురాబాద్ దళిత బాధితుల సంఘం ప్రతినిధులు సోమవారం ఉదయం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. దళిత బాధితుల సంఘం అధ్యక్షులు తిప్పని సంపత్ ఆధ్వర్యంలో దాదాపు పదిమంది ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. తమను హుజురాబాద్ లో తమ భూములు లాక్కొని ఇబ్బందులు పెట్టి కేసుల పాలు చేసి తమ భూములు లాక్కున్నారని ఆరోపించారు. ఈటల రాజేందర్ పై వ్యతిరేకంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రెస్ మీట్ పెడతారా అంటూ కొంతమంది ఈటేల అనుచరులు, ఉప్పల్ బిజెపి నాయకులు ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టిన వారిపై దాడి చేసి ప్రెస్ క్లబ్ కు సంబంధించిన కుర్చీలు, ఎలక్ట్రానిక్ మీడియా లోగోలు ధ్వంసం చేశారు. వీడియో రికార్డ్ చేస్తున్న ప్రైమ్ 9 విలేకరి నాగరాజు పై దాడి చేశారు. దీనికి నిరసనగా ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా విలేకరులు ఆందోళనకు దిగారు అనంతరం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఉప్పల్ పోలీస్ స్టేషన్కు వెళ్లి మల్కాజ్గిరి ఏసీబీ చక్రపాణికి వేరువేరుగా ఫిర్యాదు చేశారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో వీరంగం సృష్టించి మీడియా ప్రతినిధుల పట్ల దురుసుగా వ్యవహరించి దాడికి పాల్పడి, ఫర్నిచర్ మీడియా లోగోలను ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజ్, ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి లు డిమాండ్ చేశారు.

## కవిత కోరినవి ఇవ్వాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్)**
తిహాద్ జైలులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి జైలు అధికారులను ఆదేశించింది. కొన్ని వస్తువులను స్వయంగా సమకూర్చుకునేందుకు అవకాశం ఇచ్చింది. జపమాల, పుస్తకాలు, పెన్నులు, ఇతర వస్తువులతో పాటు మెడిటేషన్ చేసుకునేందుకు, ఇంటి నుంచి ఆహారం, పరుపు, దుప్పట్లు తెచ్చుకునేందుకు, ఆభరణాలు ధరించేందుకు, లేసులు లేని బూట్లుకు అనుమతించాలని న్యాయస్థానం ఆదేశించింది.

మార్చి 26న ఇచ్చిన ఉత్తర్వుల్లో ఏ ఒక్కటీ అనుమతించలేదని కవిత తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్న అన్నింటినీ తెచ్చుకునేందుకు అనుమతించినట్లు జైలు సూపరింటెండెంట్ న్యాయస్థానానికి తెలిపారు. దీనిపై స్పందించిన రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి స్పష్టంగా లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది.

## సైబర్ మోసాలు జరిగినప్పుడు వెంటనే ఫిర్యాదు చేయండి

**తర్వాత సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వండి : సి పి**



**సిద్దిపేట ఏప్రిల్ 1(అక్షరం న్యూస్)**
సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆగస్టు 2023 నాడు ప్రారంభించడం జరిగింది. తేదీ: 02-04-2024 రేపటి నుండి సైబర్ నేరాలలో లక్ష రూపాయలు నుండి ఆపై డబ్బులు పోగొట్టుకున్న బాధితులు వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు తెలపాలి. లేదా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ https://cybercrime.gov.in వివరాలు నమోదు చేయగలరు
తర్వాత సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 2 ఫ్లోర్ లో ఉన్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్కు వచ్చి నేరుగా దరఖాస్తు ఇచ్చినచో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరుగుతుంది. అనిఒక రూపాయి నుండి 99,999 రూపాయల వరకు సైబర్ నేరాలలో డబ్బులు పోగొట్టుకున్న బాధితులు వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు నమోదు పరచాలి. లేదా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ https://cybercrime.gov.in వివరాలు నమోదు చేయగలరు
తదుపరి సంబంధిత పోలీస్ స్టేషన్కు వెళ్లి దరఖాస్తు ఇచ్చినచో పోలీస్ స్టేషన్లో కేసు నమోదు పరిశోధన ప్రారంభించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఒక ప్రకటనలో తెలిపారు.

## కరువుకు కాంగ్రెస్ కారణమనే దుష్ప్రచారాన్ని ఖండించాల



**హుస్నాబాద్ (అక్షరం న్యూస్)**
.గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కోహెడలోని లక్ష్మి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వేసవికి ముందే భూగర్భ జల మట్టం పడిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమైందన్నారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని మాజీ సీఎం కేసీఆర్ అనడాన్ని తప్పు పట్టారు. కరువుకు కాంగ్రెస్ కారణమని చేస్తున్న దుష్ప్రచారాన్ని గ్రామాల్లో ఖండించాలన్నారు. మీరు ఓట్లు వేస్తే మంత్రిని అయ్యానని, నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానన్నారు. గ్యారెంటీ స్కీములపై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గానికి ఆయన ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎన్నికల్లో ప్రధాని మోడీ ఫోటో కాకుండా రాముడి ఫోటో పెట్టుకుని ఓట్లు అడిగే పరిస్థితి వచ్చిందని ఏద్దేవా చేశారు.
పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకే పదవులు వస్తాయన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం, కొనుగోలు కమిటీ సిబ్బందికి శిక్షణ అవగాహన

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామఏప్రియల్(1):(అక్షరం న్యూస్)**
కనీస మద్దతు ధరపై రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మంది రంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్తో కలిసి కలెక్టర్ వరి ధాన్యం, కొనుగోలు కమిటీ, సిబ్బందికి శిక్షణ అవగాహనసదస్సునునిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధరపై (ఏ గ్రేడ్ 2203, కామన్ గ్రేడ్ - 2183) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్ పద్ధతి ద్వారా సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తేమశాతం17ఉండేలాచూసుకోవాలన్నారు. వేయింగ్ మెషీన్లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీబ్యాగు లను సరిచూసుకోవాలని, వాటిని సరైన విధంగానిర్వహించాలని సూచించారు. అదే విధంగా వేసవి దృష్ట్యారైతులకు,నిర్వాహకులకు,సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు,నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు తది తరమౌలికసదు పాయాలనుకల్పించాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాలవద్దఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలి పారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. అంతకుముందు సంబంధిత కొనుగోలు కేంద్రాల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ద్వారాశిక్షణను ఇచ్చిఅవగాహనకల్పించారు. ఈకార్య క్రమంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఏవో వినోద్ కుమార్, డీఆర్డీఓ మొగులప్ప, డీఎంఓ నరేందర్ రెడ్డి, డీఎం సీఎస్ ప్రసాద్, డీఆర్డీఏ శ్రీనివాస్, డీపీఎం రాజేందర్ ప్రసాద్, లారీ కాంట్రాక్టర్స్,మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, పాల్గొన్నారు.



## తీహార్ జైలుకు కేజ్రీవాల్..

ఆ గడువు మార్చి 28న ముగియడంతో కోర్టులో హాజరుపరుచగా ఢిల్లీ సీఎంకు మరో మూడు రోజులు కస్టడీ విధించింది. కోర్టు విధించి ఈడీ కస్టడీ నేటితో ముగిసింది. దీంతో అధికారులు ఆయన్ని ఇవాళ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. భారీ భద్రత మధ్య ఆయన్ను కోర్టుకు తీసుకువచ్చారు. స్పెషల్ జడ్జి కావేరి బవేజా ముందు ఆయన్ను ప్రొడ్యూస్ చేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్‌కు కోర్టు రిమాండ్ విధించింది. ఏప్రిల్ 15 వరకూ జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ తీర్పు వెలువరించింది. ఢిల్లీ సీఎంను తీహార్ జైలుకు పంపాలని ఆదేశించింది. కోర్టుకు తీసుకువస్తున్న సమయంలో రిపోర్టర్లు కేజ్రీని ప్రశ్నించారు. ప్రధాని మోదీ చేస్తోంది దేశానికి మంచిది కాదు అని కేజ్రీవాల్ ఈ సందర్భంగా అన్నారు. అయితే, తనను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ఇప్పటికే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్ పిటిషన్ మంగళవారం విచారణకు రానుంది.

## వరంగల్ టికెట్ కావ్యకే

ఆ పార్టీకి ప్రతికూలంగా మారడంతో పోటీ నుంచి విరమించుకుని తండ్రితోపాటు కాంగ్రెసలో చేరారు. కాగా.. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఖమ్మం నుంచి రెడ్డి వర్గానికి చెందిన నేతను ఎంపిక చేస్తే.. కరీంనగర్ నుంచి బీసీ వర్గానికి చెందిన నేతను బరిలోకి దించే అవకాశాలున్నాయి. అయితే కరీంనగర్ నుంచి ఇప్పటివరకూ చర్చకు వచ్చిన బీసీ, రెడ్డి, వెలమ సామాజికవర్గాల నేతల పేర్లను సీఈసీ భేటీలో నేతలు తిరస్కరించిన ట్లు సమాచారం. దీంతో ఆ స్థానానికి బీసీ అభ్యర్థిని ఎంపిక చేసి గెలిపించే బాధ్యతను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పజెప్పాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కరీంనగర్‌కు బీసీ అభ్యర్థి ఖరారైతే.. ఖమ్మం నుంచి రెడ్డి సామాజికవర్గం నేతను అభ్యర్థిగా ఖరారు చేయడం ఖాయమని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఖమ్మం రేసు నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తన భార్య నందిని పేరును ఉపసంహరించుకున్నట్లు తెలిసింది. ఈ రీత్యా ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డినే ఖరారు చేసే అవకాశాలు లేకపోలేదని పార్టీ వర్గాలు తెలిపాయి.

## అబద్ధాలు, కట్టు కథలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న కేసీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్)**
కేసీఆర్ మాటల్లో కొంచెం కూడా వాస్తవం లేదని, కట్టు కథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మండిపడ్డారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ా% పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇంతలా అబద్ధాలు చెబుతారా? ఇలా దిగజారుతారా? ఆయన మాట్లాడుతుంటే మైక్ సమస్య వస్తే కరెంట్ కోతలని అబద్ధాలు మాట్లాడారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు చాలామంది కాంగ్రెస్‌లో చేరడాన్ని ఆయన తట్టుకోలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ తాను కట్టిన ఇంటిని తానే తగులబెట్టి పోయారని విమర్శించారు. కేసీఆర్ ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అప్పులు చేశారని ఆరోపించారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కిలో మీటర్ల దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ ఉందని, దూరంగా ఉండటం వల్ల థర్మల్ పవర్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చవుతోందన్నారు. అలాగే పర్యావరణ అనుమతులు పొందడంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. తెలంగాణకు 4వేల కోట్ల మెగా వాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలో ఉందని పేర్కొన్నారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ప్లాంట్ నిర్మించాల్సి ఉందని%ా% కానీ కమీషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో ప్లాంట్‌ను చేపట్టారన్నారు. కాళేశ్వరంలో జరిగిన పొరపాటును కేసీఆర్ ఇప్పటికి ఒప్పుకోవడం లేదని అన్నారు. ప్రజలకు తప్పుదోవ పట్టించేలా కేసీఆర్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఎన్టీపీసీ విషయంలోనూ అబద్ధాలు చెప్పారంటూ మండిపడ్డారు. తమ ప్రభుత్వం ప్రజలపై భారం పడకుండా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో డిమాండ్ తగ్గట్టుగానే కరెంట్ సరఫరా జరుగుతోందని వెల్లడించారు. ఒక్క విద్యుత్ రంగంలోనే రూ.1,10,690 కోట్ల బకాయిలు ఉన్నాయని అన్నారు. రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ముంచేశారంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్మగ్లర్ల మార్గాలపై నిఘా పెంచండి


**హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలుపై పోలీసు శాఖ, ఇతర శాఖల అధికారులతో తెలంగాణ సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. బేగంపేట, శంషాబాద్ విమానాశ్రయాల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. స్మగ్లర్లు వెళ్లే రహస్య మార్గాలపై నిఘా పెంచాలన్నారు. మనీ స్మగ్లింగ్ తదితర అంశాలపై ఇతర రాష్ట్రాల అధికారులతో సమావేశం నిర్వహించినట్లు డీజీపీ రవిగుప్తా సీఎస్ కు వివరించారు. 85 సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గత 15 రోజుల్లో సుమారు రూ.35 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వాణిజ్య పన్నుల కమిషనర్ మాట్లాడుతూ.. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద రూ.519 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరిశ్రమలు, గోదాములపై ??కూడా నిఘా పెంచామన్నారు.

## బీఆర్ఎస్ చెప్పేవన్నీ అబద్ధాలే

హైదరాబాద్, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్)తెలంగాణలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పవర్ విషయంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్న ఉత్తమ్.. సీఆర్‌కు పార్టీ మిగలదన్న భయం పట్టుకుందన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవరూ ఉండరంటూ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనమరుగవుతుందన్నారు. విద్యుత్ విషయంలో బీఆర్ఎస్ చెప్పేవనీ అసత్యాలేనని ఉత్తమ్ అన్నారు. జనరేటర్ పెట్టుకొని మీటింగ్ పెట్టి, టెక్నికల్ ప్రాబ్లం వస్తే కరెంట్ పోయింది.. దానికి కరెంటు పోయిందని కేసీఆర్ అబద్ధం చెప్పారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు అవుట్ డేటెడ్ టెక్నాలజీ. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు వల్ల ప్రజలకే భారం. రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా పవర్ పోవడం లేదు.. గత పదేండ్లలో పంట నష్టం జరిగితే కేసీఆర్ రూపాయి కూడా ఇవ్వలేదు. ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత కేసీఆర్‌కి లేదు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పచెప్తామని కేసీఆర్ ఒప్పుకున్నారు. కేసీఆర్ ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలపై కుట్ర చేశారు" అంటూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. గొర్రెల స్కామ్ కూడా చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పెద్ద నేతలున్నారన్నారు. తన ఫోన్ ను కూడా ట్యాపింగ్ చేశారన్నారు. ఎవరి ఆదేశాలతో ట్యాప్ చేశారో త్వరలో తెలుస్తుందన్నారు. రూ.40వేల కోట్ల బిల్లులను కేసీఆర్ పెండింగ్ లో పెట్టారన్నారు. బీఆర్ఎస్ మొత్తం ఖాళీ కావడం ఖాయమన్నారు.

## రైతులకు భరోసా కల్పించడం కోసమే కరీంనగర్లో రైతు దీక్ష...

**కరీంనగర్ ఏప్రిల్ 02 (అక్షరం న్యూస్)**
రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు అండగా నిలవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తు , మొద్దు నిద్రలో ఉందని , ప్రభుత్వాన్ని మేల్కొల్పడానికి , రైతులకు భరోసా కల్పించడానికి మంగళవారం కరీంనగర్లో రైతు దీక్ష చేపడుతున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కరీంనగర్ లోని శుభ మంగళ గార్డెన్లో ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బాధ్యులకు తగిన దిశా నిర్దేశం చేశారు. అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు.
మొదటినుండి రైతుల కొసం కొట్లాడి,రైతులకి అండగా ఉన్న పార్టీ బిజెపి అన్నారు. నాడు కెసిఆర్ రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించి, వరి వేస్తే ఉరి , రైతులను గోస పెడితే ముందుండి కొట్లాడింది బిజెపి పార్టీని అని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ విధానాలనే అవలంబిస్తుందన్నారు. సాగునీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, కరువు ఉందని కుంటిసాకులు చెప్పుకుంటూ తప్పించుకోవాలని చూస్తుందన్నారు. రైతుల కోసం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రైతుల 2 లక్షల రుణమాఫీ , ఎకరాకు 15 వేల రైతుబంధు, కౌలు రైతులకు రైతుబంధు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కుంటి సాకులు చెప్పకుండా , ఎన్నికలలో ఇచ్చిన హామీలని కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ రామడుగు వచ్చి పంటనష్టం ఇస్తానన్న నేటి పంటనష్టం రాలేదని, కెసిఆర్ కి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని, కరీంనగర్ రైతులకి క్షమాపణ చెప్పిన తరువాతనే కరీంనగర్ లో కెసిఆర్ అడుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ బాధ్యులు పాల్గొన్నారు



# పార్లమెంటు ఎన్నికలు పూర్తి కాగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేస్తాం

**- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ**

**- టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం**

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 01 అక్షరం న్యూస్**

సమాజానికి నాలుగో పిల్లర్ గా ఉన్నటువంటి జర్నలిస్టులకు ఎన్నికల పూర్తి కాగానే ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేసినందుకు కార్యచరణ రూపొందిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు సోమవారం పెద్దపల్లిలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ అధ్యక్షులు బుటా సంపత్ కుమార్ జర్నలిస్టులు ఆయనతో పాటు పెద్దపల్లి రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు వినతి పత్రాలు అందజేశారు జిల్లాలో ఉన్నటువంటి అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని మంత్రికిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ తో సంబంధం లేకుండా జర్నలిస్టుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యాన్ని కల్పించాలని పేర్కొన్నారు అలాగే జర్నలిస్టులకు రైతు బీమా వలే 10 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు ప్రస్తుతం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పాసులు గల జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా స్టేట్ పాసులు గల జర్నలిస్టులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు 1/3 వ వంతు చార్జీలు తీసుకుంటున్నారని మహిళలకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు అదేవిధంగా జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు అలాగే జిల్లాలోని ప్రైవేట్ కళాశాలలు చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 నుంచి 75% వరకు ఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరారు జిల్లా కేంద్రంతో పాటు మంథని సుల్తానాబాద్ పట్టణాల్లో ప్రెస్ భవనాల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించడంతో పాటు నిధులు మంజూరు చేయాలని కోరారు దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు



నాలుగో స్తంభం లాంటి వారని వృత్తిపరంగా వారు ఎన్నో ఎదుర్కొంటున్నారని అన్నారు వారు కోరిన విధంగా జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇండ్లు మంజూరు చేసేందుకు ఎన్నికల తర్వాత కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు అంతేకాకుండా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ జిల్లా జాయింట్ సెక్రెటరీ బాలసాని రాజయ్య దాడుల నివారణ కమిటీ పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేశం లింగమూర్తి ఎండి గౌస్ పాషా పెద్దపల్లి మండల శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్ జర్నలిస్టులు సామల హరికృష్ణ బెజ్జంకి నరేష్ లక్ష్మణ్ బిర్రు రంజిత్ కుమార్ పి కుమార్ జంజిరాల లక్ష్మణ్ నాగపురి తిరుపతి చేగొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## డిసిసి స్పోక్స్ పర్సన్ తక్కలపల్లి రవీందర్ రావును సన్మానించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కమిటీ.




**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 1 అక్షరం న్యూస్/**

నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా పిసిసి ద్వారా నియామకయమైన తక్కలపల్లి రవీందర్ రావు ను పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు రాజేందర్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తక్కలపల్లి రవీందర్రావు గత 25 సంవత్సరాలు క్రితం దొంతి మాధవ రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు పర్యాయాలు పిఏసిఎస్ చైర్మన్గా ఖానాపురం ఎంపీపీగా కొనసాగి మాధవ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గం కన్వీనర్ గా కొనసాగుతూ వారి యొక్క పనితీరుకు పార్టీ విధేయతకు ప్రభుత్వం ఉన్నా లేకున్నా మాధవ రెడ్డి అనుచరుడుగా కొనసాగుతున్న క్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సూచనల మేరకు పిసిసి ద్వారా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించబడడం విధేయతకు మాధవ రెడ్డి ఇచ్చే గుర్తింపు అని అన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులను రవీందర్రావు అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, దూడల సాంబయ్య మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మసూద్ నర్సంపేట నియోజకవర్గం మైనార్టీ కన్వీనర్ ఎండి బాబా మాది వార్డ్ మెంబర్ గాజుల రమేష్ పట్టణ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్, నాంపల్లి వెంకట్ గౌడ్ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న, లక్కాసు రమేష్, దండెం రతన్ కుమార్, బిట్ల మనోహర్, కొప్పు అశోక్, గోపు మహేందర్ రెడ్డి, ఎరుకల రమేష్, ఎండి అయూబ్ ఖాన్, కుమార్, దేశి సాయి పటేల్, కుసుమ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## అధికార ప్రతినిధిని సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ జిల్లా/ఖానాపూర్ మండలం / ఏప్రిల్ 1 అక్షరం న్యూస్ /**

నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బుధరావుపేట ఎస్సీయువజన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి బత్తిని సునీల్, బుధరావుపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెడిపాక వినోద్ కుమార్,బొల్లం హరీష్ ,గ్రామ ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు గారే రవికుమార్,ఇదునూరి మహేష్, పిడికల వినయ్, అనపర్తి మహేష్. తదితరులు పాల్గొన్నారు....

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 1అక్షరం న్యూస్/**

నర్సంపేట పట్టణానికి చెందిన గొర్రె సూరయ్య అనారోగ్యంతో మరణించినారు నర్సంపేట పట్టణంలోని వల్లబ్ నగర్ కు చెందిన మడికొండ ప్రభాకర్, ఇమ్మడి సామ్యూల్ అనే ఇద్దరు యువకులు మచ్చాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి మృతదేహాలపై పూల మాలలను వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి,నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్, మాజీ వార్డు మెంబర్లు మెరుగు సాంబయ్య, గాజుల రమేష్, ముఖ్య నాయకులు బాణాల శ్రీనివాస్, లక్కార్స్ రమేష్, నాడెం నాగేశ్వర్, శ్రీరామోజు మురళి, ఎండి బాబా, బిట్ల మనోహర్, నాంపల్లి వెంకట్ గౌడ్, పెద్దపల్లి శ్రీనివాస్, ముల్కల మనీష్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఎస్.కె షఫిక్, నిమ్మలబోయిన శ్రీను, దేశి సాయి పటేల్, మేడం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల పాదయాత్ర భక్తులకు అన్నదాన కార్యక్రమం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్01/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఅలంపూర్ నియోజక వర్గంలోని అయిజ మున్సిపాలిటీకి చెందిన రంగు వంశీకృష్ణ, రంగు గౌతమ్ లు శ్రీశైల పాదయాత్ర చేస్తున్న భక్తులకు సోమవారం వారి పొలంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారి తండ్రి రంగు పూల రమేష్ 2014 నుండి 7 సంవత్సరాలు వరుసగా అన్నదాన కార్యక్రమం కొనసాగించారు. సోమవారం కర్నూల్ రోడ్ నందు వారి తండ్రి రంగు పూల రమేష్ జ్ఞాపకార్థం వారి పొలంలో అయిజ ఎస్ఐ విజయ భాస్కర్ ను ముఖ్య అతిధిగా పిలిచి అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ విజయ భాస్కర్ మాట్లాడుతూ తండ్రి అడుగుజాడలలో నడుస్తూ శ్రీశైల పాదయాత్రికులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయ మన్నారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు తనకు చాలా సంతోషంగా ఉందని ఎస్ ఐ తెలిపారు. అదే ఆనవాయితీ గత మూడు సంవత్సరాల నుండి కొడుకులు వంశీకృష్ణ, గౌతమ్ లు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు టి.వీరన్న, జర్నలిస్టులు బి.కె.సురేష్,అమర్, మునిస్వామి,రామకృష్ణ, తులసి రాం,తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ పక్షాన ఎమ్మార్వోకి వినతి పత్రం...!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 01 (అక్షరం న్యూస్):

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపు మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచిన కూడా రైతులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతు రుణమాఫీ మరియు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను ఎకరాకు పదివేలు రూపాయలు ఇప్పటి వరకు రైతులకు అందించకపోవడం ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన పంటల ధరలపై ఐదువందల బోనస్ ఇప్పటి వరకు అమలు చేయకపోవడం లాంటి హామీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుచేసి రైతులను ఆదుకోవాలని ఎమ్మార్వో కి వేములవాడ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది

అదేవిధంగా కరీంనగర్ లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్. చేపట్టబోయే రైతు దీక్ష లో రైతులు ,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, వివేక్ రెడ్డి, గుడిసె మనోజ్, బిళ్ల కృష్ణ, మెరుగు లక్ష్మణ్, అన్నం నర్సయ్య,లక్ష్మిరాజం,కోల మారుతి, సగ్గు రాహూల్, అశోక్, నేరెళ్ళ సాయి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.



## బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగాచెరుకుపల్లి నాగేశ్వరరావు నియామకం.

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 1 / అక్షరం న్యూస్:/**



బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం గుదిమల్ల గ్రామానికి చెందిన చెరుకుపల్లి నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మందా ప్రభాకర్ నియామకం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బహుజన విద్యార్థి ఉద్యమం తో పాటు బహుజన్ సమాజ్ పార్టీలో గ్రామ మండల అసెంబ్లీ స్థాయి నుండి పనిచేస్తున్న నాకు గుర్తింపునిచ్చి జిల్లా అధ్యక్షులుగా నియామకం చేసినందుకు రాష్ట్ర అధ్యక్షుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఖమ్మం జిల్లాలో పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

## జిఎం కార్యాలయంలో ధనలక్ష్మి దేవి పూజలు.

### పూజలో పాల్గొన్న జిఎం చింతల శ్రీనివాస్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 1/అక్షరం న్యూస్:**



సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరమును పురస్కరించుకోని ఫైనాన్స్ మరియు ఎకౌంట్స్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో సోమవారం ధన లక్ష్మి దేవి పూజను శాస్త్రోక్తముగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డి.జిఎం ఫైనాన్స్ శ్రీమతి ధనలక్ష్మి బాయి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిదిగా ఆర్జీ-1 ఏరియా జియం చింతల శ్రీనివాసు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతు 2023-24 ముగిసి నూతన ఆర్థిక సంవత్సరము 2024-25 గణాంకాలు ఏప్రిల్ నెలలో మొదలయి మార్చితో ముగుస్తాయని కనుక ప్రతి ఆర్థిక సంవత్సరము మొదటి రోజున ఈ విధంగా లక్ష్మి దేవి పూజ చేయడం అనావాయితిగా లక్ష్మి దేవి కృప కటాక్షాల కొరకు సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతపెంపొందించుకొని మంచి లాభాల బాటలో ముందుకెళ్ళాలని ఫైనాన్స్ మరియు ఎకౌంట్స్ విభాగపు అధికారులందరు ప్రత్యేకంగా ఈ పూజలో పాల్గోని లక్ష్మి దేవి ఆశీస్సులు తీసుకుంటే ఈ ఆర్థిక సంవత్సరము అంతా మంచి జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, ఏజియం పర్సనల్ సి.హెచ్ లక్ష్మినారాయణ, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, డిజియం ఫైనాన్స్ శ్రీమతి ధనలక్ష్మి బాయి, ఎన్విరాన్ మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్, డిజీ.ఎం ఆడిట్ రాజం, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, అకౌంట్స్ అధికారిని శ్రీహర్ష ఇందురి సత్యనారాయణ, అంజయ్య తదితరులు పాల్గోన్నారు.

## మదర్ థెరిస్సా కళాశాలలో ఎంప్లాయబులిటీ స్కిల్స్ ట్రైనింగ్ ప్రారంభం

**పెద్దపల్లి రూరల్ 1 ఒకటి అక్షరం న్యూస్**




ప్రముఖ మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ వారిచే టాస్క్ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అను అంశంపై మూడు రోజులపాటు జరిగే ట్రైనింగ్ ప్రోగ్రామును కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ గారు ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ రీజినల్ మేనేజర్ గంగా ప్రసాద్ గారు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు నూతన మెలుకువలు నేర్చుకునేందుకు వీలుగా అన్ని రకాల ల్యాబ్ సౌకర్యాలు కల్పించబడ్డాయని ప్రశంసించారు. మహేంద్ర ప్రైడ్ ట్రైనర్ అమూల్య గారు మాట్లాడుతూ విద్యార్థులు అత్యంత క్రమశిక్షణ మరియు అంకితభావంతో ఉండడం కళాశాల యొక్క విలువలకు నిదర్శనం అని పేర్కొన్నారు.కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు మాట్లాడుతూ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అనునది ఉద్యోగ సాధనలో అత్యంత ముఖ్యమైనదని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ అనునది చాలా విశిష్టమైన సంస్థ అని వారు తమ కాలేజీని ఎంపిక చేయడం మరియు తమ విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అను అంశంపై ట్రైనింగ్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఇందులో భాగంగా అకౌంట్స్ అధికారి పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి

**-ముట్లపల్లిలో విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 1 అక్షరం న్యూస్:**

ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు.మండలంలోని మొట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీలక్ష్మీ గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, సీతారామ లక్ష్మణ ఆంజనేయ సహిత నవగ్రహ శివ పార్వతీ నందీశ్వర, నాగ దేవత, మదన పోచమ్మ విగ్రహ ధ్వజస్థంభ శిఖర యంత్ర ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ స్వామి వార్లను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మోట్లపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు,అభిమానులు, మహిళలు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం.

**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి ఆదర్శ యుపీఎస్ పాటశాలలో బిఎంఆర్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర స్థాయి బెల్ట్ గ్రౌండింగ్ పోటీలు నిర్వహించారు. 4 జిల్లాల నుండి 150మంది విధ్యార్థులు పోటీలో పాల్గొనగా 50 మంది విధ్యార్థులు ఉత్తీర్ణులైనట్లు అకాడమీ డైరెక్టర్ బండారి సంతోష్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేసి, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చిప్ప భాస్కర్, మాజీ సర్పంచ్ కాంపెల్లి రఘు అభినందించారు. కార్యక్రమంలో కరాటే అకాడమీ ప్రధాన కార్యదర్శి కర్రే వెంకటేశ్, జాయింట్ సెక్రటరీ రాము, లక్ష్మన్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, మంచిర్యాల కోచ్ లు రణదీప్, గణేష్, వినయ్, అభిలాష్, అభిషేక్, విధ్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజా క్షేమం ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది...!

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 01 (అక్షరం న్యూస్):**
ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..సోమవారం వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి,నాగయ్య పల్లి లో ప్రభుత్వ విప్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు..వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నియంతృత్వ పరిపాలనకు చరమ గీతం పాడుతూ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో తోడ్పాటున అందించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు.. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు..తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఉన్న సిలిండర్ ధర 10 సంవత్సరాల తర్వాత 500 కే గ్యాస్ సిలిండర్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనం అన్నారు..ప్రజలకు ఉపయోగపడేలా రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు..రైతు భరోసా పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తుందని ఇప్పటివరకు 5 ఎకరా లోపు రైతు భరోసా ఇచ్చామన్నారు.. గత ప్రభుత్వం ఏప్రిల్ నాటికి రైతుబంధు ఇచ్చిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం ముందుగానే రైతు భరోసా ఇస్తుందన్నారు..గత పాలకులు ఎమ్మెల్యే పదవిని కేవలం వారి హెూదాకు చిహ్నంగా వాడుకున్నారే తప్ప మన ప్రాంతం అభివృద్ధికి,ప్రజా సేవ కోసం కాదన్నారు.. గత తొమ్మిదిన్నర సంవత్సరములు అధికారంలో ఉండి మన ప్రాంతానికి చేసింది ఏం లేదన్నారు.. మర్రిపల్లి రిజర్వాయర్ ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు..ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణానాన్ని అసెంబ్లీ పుస్తకంలో చేర్చారని గుర్తు చేశారు. త్వరలోనే మరిపెల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామన్నారు..పార్టీలకతీతంగా,రాజకీయాలతో సంబంధం లేకుండా వేములవాడ నియోజకవర్గంలో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు..

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-7 రోజుల్లో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**
**లి3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు**
**-వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -01 అక్షరం న్యూస్**

రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, జిల్లాలో వరి కోతల ఆధారంగా మరో 7 రోజులలో పూర్తిగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. యాసంగి సీజన్ కు సంబంధించి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్పాలిన్లు, డిజిటల్ వెయింగ్ యంత్రాలు, మొదలైన సామాగ్రి సిద్ధం చేశామని, వేసవి దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతుల వద్ద నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు జరిగే విధంగా ఏర్పాట్లు చేశామని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని కలెక్టర్ కోరారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లామార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్లి సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సుల్తానాబాద్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంభందిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేలా యుద్ధ ప్రాతిపదికన పని చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-అత్యవసర సమయాల్లో ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులను గుర్తించాలి**
**-ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు ఏర్పాటు**
**-త్రాగునీటి సరఫరా, పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -01 అక్షరం న్యూస్**
జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, రాబోయే 2 నెలల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ తో కలిసి త్రాగు నీటి సరఫరా, పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సమీక్షించారు . ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రాష్ట్ర ప్రభుత్వం అందించిన నివేదిక ప్రకారం ఎలిగేడులోని నేతకానిపల్లి, ఓదెలలో సుందిల్లపల్లి, కోతులపల్లి , పెద్దపల్లిలోని ఎస్సారెస్పీ కాలనీ, నాయక్ పల్లి గ్రామాలు మిషన్ భగీరథ క్రింద కవర్ కాలేదని, సదరు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వేసవి కాలంలో ప్రత్యామ్నాయ త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి నల్ల కనెక్షన్ కు సమృద్ధిగా త్రాగునీరు సరఫరా చేయాలని, ఇందుకోసం గ్రిడ్, ఇంట్రా అధికారులు సమన్వయంగా పనిచేయాలని, ముర్మురు లో ఉన్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుంచి అవసరమైన మేర నీరు ప్రతిరోజు విడుదలయ్యే విధంగా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో నీటి సరఫరా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ నీటి సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ
ఏర్పాట్లు చేయాలని, స్థానికంగా ఉన్న బోర్లను ముందస్తుగానే బుక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. త్రాగునీటి సరఫరా కోసం గుర్తించిన పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని, త్రాగునీటి సరఫరా కోసం అందుబాటులో ఉన్న నిధులను, ప్రత్యేక అభివృద్ధి నిధులను వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మండలంలోని మండల పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలకు వచ్చే నీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులలో ఉన్న నీటి నిల్వలు, ప్రతిరోజు పైప్ లైన్ ద్వారా జరుగుతున్న నీటి సరఫరాను గమనించాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే చిన్న, చిన్న సమస్యలు, ఆటంకాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే రెండు నెలల పాటు త్రాగునీటి సరఫరాపై యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేయాలని, ప్రతిరోజు క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌళిక వసతుల నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకు రావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌళిక వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, ఈ. ఈ లు గ్రిడ్ - కె. పూర్ణచందర్, ఇంట్రా- జి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని వినతి పత్రం.

**కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్01(అక్షరం న్యూస్)**
:భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న దృష్ట్యా
సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని తహశీల్దారు కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం లో ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదని,మండలంలో కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడంతో పంటలు ఎండిపోయాయని,ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని,పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూపాయలు10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదని,వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని, ఒక్కో ఎకరాకు రూపాయలు30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన పది వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదని,పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూపాయలు25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని,యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతోపాటు క్వింటాలుకు రూపాయలు500 బోనస్ ప్రకటించాలని,ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలని,ప్రతి ఏటా తాలు,తేమ,తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారని,మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూపాయలు15 వేలు,భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూపాయలు12 వేలు ఇవ్వాలని,రైతులకు రూపాయలు2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని,మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలని,సమగ్ర పంటల భీమా అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలని,కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలని,పై అంశాలను జిల్లా కలెక్టర్,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే అమలయ్యేలా చూడాలని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇక్కడ బిజెపి జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి,మోర్చాల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,నెల్లి శ్రీనివాస్,రాజు,సాగర్,కిరణ్ లు ఉన్నారు.



## ఆదర్శమూర్తి మృతుడు శ్రీనివాస్ నేత్రదానం



**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 01(అక్షరం న్యూస్ )**
ఓదెల గ్రామానికి చెందిన బైరి శ్రీనివాస్ ఆదివారం ద్విచక్ర వాహనం తో ప్రమాదవశాస్తు మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులు అవయవాలు దానం చేయడం కోసం సభ్యులకు సమాచారం అందించారు వెంటనే ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ పంపించారు ఈ సందర్భంగా సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి మాట్లాడుతూ బైరి శ్రీనివాస్ చనిపోయిన బాధలో ఉండి కూడా ఇంత పెద్ద నిర్ణయం తీసుకొని నేత్రాలు దానం చేయడం కోసం ముందుకు వచ్చిన వారి కుటుంబ సభ్యులు ఎంతో అదృష్టవంతులని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన నేత్రదాతకు ప్రత్యేక కృతజ్ఞతలు వారి కుటుంబానికి ప్రత్యేకతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సాన రామకృష్ణారెడ్డి నూక రమేష్ చంద్రమౌళి కేతన్ మల్లేష్ శారద శశికళ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ముస్లింలకు ఎంతో పవిత్రమైనవి రంజాన్ మాస ఉపవాస దీక్షలు

**పాత పాల్వంచలోని మక్కా మస్జిద్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల**





**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఏప్రిల్.01 /అక్షరం న్యూస్**
రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ముస్లింలకు ఎంతో పవిత్రమైనవని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధి పాత పాల్వంచలోని మక్కా మజీద్ లో ఆదివారం జరిగిన ఇఫ్తార్ విందులో కొత్వాల అతిధిగా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ముస్లిం, హిందూ, క్రైస్తవులు కులమతాలకతీతంగా సోదర భావంతో మెలగాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికై అనేక సంక్షేమ ఫలాలు అందించనుందని పేర్కొన్నారు. అనంతరం మస్జీద్ కమిటీ సభ్యులు ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా హాజరైన కొత్వాల తోపాటు మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కంభంపాటి కృష్ణారావు (చిన్న పండు), మజీద్ కమిటీ నాయకులు సయ్యద్ యాకూబ్, మహ్మద్ ఖుర్షిద్, మహ్మద్ నసీర్, షేక్ రెహమాన్, సయ్యద్ కరీమ్, సయ్యద్ నజీర్, అబ్దుల్ జలీల్, కాంగ్రెస్ నాయకులు గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

**పాత పాల్వంచలో సిరివెన్నెల ఎంపోరియంను ప్రారంభించిన కొత్వాల**

పాత పాల్వంచలో టీఎస్ జెన్ కో కాలనీ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సిరివెన్నెల ఎంపోరియంను డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఎంపోరియంలో మహిళలకు సంబంధించిన బోటిక్ సామానులు లభ్యమవుతాయని, పాల్వంచకు చెందిన పి.సురేష్, పి అరుణ ల ఆధ్వర్యంలో ఈ షాపును కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోత్కురి ధర్మారావు, రజాక్, కాసుల వెంకట్, గిడ్ల పరంజ్యోతి, షాప్ నిర్వాహకులు పివి.సురేష్,పి. అరుణ, పి. శేఖర్ బాబు, కె.వెంకటరమణ, అంబాల శ్రీనివాస్, వెంకట ముత్యం,బి. శేఖర్ బాబు, సి.హెచ్. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ మండల పార్టీల నాయకులకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమం...!

**ప్రజలు శాంతి యుతం గా ఓటు హక్కు వినియోగించుకోవాలి.**
**డిఎస్పీ నాగేంద్ర చారీ.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 01 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ రూరల్ మండల పరిధిలో గల అన్ని రాజకీయ పార్టీ ల నాయకుల తో రానున్న పార్లమెంట్ ఎన్నికల గురించి అవగాహన కార్యక్రమం ను వేములవాడ డి ఎస్పీ శ్రీ నాగేంద్ర చారీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ డి ఎస్పీ నాగేంద్ర చారీ నాయకులను ఉద్దేశించి రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళి ని అనుసరించి ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించాలి అని, గతం లో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించిన విధంగానే రానున్న ఎన్నికలు కూడా సహకరించి ప్రతీ ఓటరు స్వచ్ఛందగా, నిర్భయంగా ఓటు వేయటం లో నాయకులు సహకరించాలి అని, ఎన్నికల నేపథ్యంలో లో ఒకరి పై ఒకరు బేదాభిప్రాయాల కు పోకుండా సోషల్ మీడియా వేదికగా ఇతర పార్టీ ల గురించి కానీ నాయకుల గురించి కానీ అభ్యంతకర పోస్టులు పెట్టకూడదు అని, ప్రతీ ఒక్కరు చట్టానికి లోబడి, ఎన్నికల నియమావళిని పాటించాలి అని చట్ట పరిధి దాటితే కేసులు నమోదు చేస్తాము అని భవిష్యత్తు లో ఇట్టి కేసుల వల్ల ఇబ్బందులకు గురి కావద్దు అని కోరారు. ఈ కార్యక్రమం లో మండలం లోని అన్ని రాజకీయ పార్టీ ల నాయకులు, వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బలహీన వర్గాలపై దాడులను ఉపేక్షించము

- పోగుళ్ళపల్లి కేసులో నిందితుల అరెస్ట్.
- ఏడుగురిని రిమాండ్, పరారీలో ఇద్దరు .
- డి ఎస్పీ తిరుపతిరావు...



మహబూబాబాద్ / పాఖల్ కొత్తగూడ /ఏప్రిల్ 01/ అక్షరం న్యూస్ : -గత నెల 19వ తేదీన కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామంలో అర్ధరాత్రి విచక్షణారహితంగా గ్రామపంచాయతీలో కట్టేసి కర్రలతో దాడి చేసిన దానిపై మహబుబాబాద్ డిస్పీపి నేరస్థలాన్ని పరిశీలించి విచారణ జరిపి దాడికి భాద్యులైన వారిని గుర్తించి సోమవారం తొమ్మిది మందిపై కేసు నమోదు చేయగా ఎదుగురిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై దిలీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ మాట్లడుతూ నేరస్తులైన ఏడుగురు %ూ%1 గద్దె అశోక్ తండ్రి ఎల్లయ్య. %ూ%2 ఏటుకూరి హరీష్ తండ్రి శ్రీనివాస్. %ూ%3 చెవ్వ శివ, తండ్రి స్వామి. %ూ%4 వట్టం నాగరాజ్

తండ్రి వెంకన్న. %ూ%5 గుగ్గిల నరసయ్య తండ్రి సమ్మయ్య. %ూ%6 బైరబోయిన అశోక్ తండ్రి వీరస్వామి. %ూ%7 గాజు ల వెంకటేశ్వర్లు

తండ్రి నరసయ్య. నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ పై పంపించినట్లు తెలిపారు. పై ఏడుగురుని జ్యూడిషల్ రిమాండ్ కి పంపించడం జరిగిందని %ూ%8 మరియు %ూ%9, ప్రస్తుతం ఇద్దరు నేరస్థులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పైన తెలిపిన వారందరి నేరస్తులపై అపహరణ నేరం, బంధిపోటు, తీవ్రంగా గాయపరచినటువంటి నేరం మరియు కులం పేరుతో దూషించినటువంటి నేరం కింద వీరిని రిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి నేరంపై విచారణ జరుగుతుంది. కావున ఎవరైనా చట్ట వ్యతిరేకమైనటువంటి చర్యలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించినట్లు తెలిపారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రము ప్రారంభం

- వెదురుగట్ట లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
- కలెక్టర్ పమేలా సత్పత్తి, అదనపు కలెక్టర్ లక్ష్మి

చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 01( అక్షరం న్యూస్ )

మహిళా గ్రామైక్య సంఘాల ద్వారా నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున కరీంనగర్ జిల్లా చొప్పదండి నమండలంలోని

వేదురుగట్ట గ్రామంలోవరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్మయి లు ప్రారంభించినారు.అదేవిధంగా జిల్లా మార్కెటింగ్ డీఎస్. ఓ డీఎం సురేష్,,ఢీఏవో ఉష ,డిపిఎం ప్రవీణ్, ఏపియం. రాజేశం గారు ,మండల సమాఖ్య ఎపియం నర్మద, సీసీలు , గ్రామ సంగం అధ్యక్షురాలు, వివోఏ కమిటీ మెంబర్లు రైతులు పాల్గొనడం జరిగింది.

## ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపడుతున్న రైతు దీక్ష ను విజయవంతం చేయాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 01 (అక్షరం న్యూస్ )కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఏప్రిల్ రెండవ తేదీ మంగళవారం రోజున కరీంనగర్ లోని పార్లమెంటు నియోజకవర్గం కార్యాలయంలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు రైతు దీక్ష పేరుతో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలైన రైతు రుణమాఫీ 2 లక్షల రూపాయల వరకు మాఫీ చేస్తామని కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని రైతు కూలీలకు ప్రతి సంవత్సరం 12,000 రూపాయలు మరియు భూ సమస్యలను పరిష్కరి స్తామని ప్రస్తుతం సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే హామీల నెరవేర్చా లని డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన దీక్ష చేపడుతున్న కరీం నగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు ఇవ్వాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయిశ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అక్కినేని లోకేష్



భద్రాచలం బెస్ట్ క్రికెట్ అకాడమీ%ళి%బి సి ఏ %రి% జెర్సీలను ఆవిష్కరించిన డాక్టర్ అక్కినేని లోకేష్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 01/ అక్షరం న్యూస్ : పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణలో క్రికెట్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న భద్రాచలం బెస్ట్ క్రికెట్ అకాడమీ బి సి ఏ వారి జెర్సీ టీ షర్టులను ముఖ్యఅతిథి శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అక్కినేని లోకేష్ ఆవిష్కరించారు. ఆవిష్కరించిన టీషర్టులను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ అక్కినేని లోకేష్ మాట్లాడుతూ ఈ ఏజెన్సీ ప్రాంతంలో చిన్న వయసునుండే క్రికెట్లో శిక్షణ ఇస్తున్న నిర్వాహకులు లల్లు, కుప్పాల.తేజ ,ఆనంద్ అభినందించారు. ఈ ప్రాంతంలో చిన్న పిల్లలు చిన్న వయసు నుంచే క్రీడల పట్ల ఇష్టాన్ని గుర్తించి శిక్షణకు పంపిస్తున్న తల్లిదండ్రుల ను కూడా అభినందించారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. చిన్నతనం నుంచే క్రికెట్ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమిలో పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.క్రీడల్లో ముందుకు సాగాలంటే పట్టుదల సాధన ముఖ్యమని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించి భద్రాచలం కు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు.అలాగే నిర్వాహకులు తేజా, ఆనంద్ లు మాట్లాడుతూ ఈ ఏజెన్సీ ప్రాంతం నుండి రాష్ట్రస్థాయి క్రికెట్ అండర్ 14 కు మా అకాడమీ నుండి సెలక్షన్ అయ్యారని తెలిపారు. భవిష్యత్తులో కూడా మా అకాడమీ నుండి జాతీయ స్థాయిలో ఆడే విధంగా తీర్చిదిద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు కుప్పాల .తేజ, లాల్లు , ఆనంద్,పట్టణ క్రీడభిమాని కానిస్టేబుల్ చందు, శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు, శ్రీ సురక్ష హాస్పిటల్ మేనేజర్ కొప్పుల. మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



హన్మకొండ జిల్లా /ఢిల్లీ /అక్షరం న్యూస్ : ఢిల్లీ ఏఐసీసీ ఆఫీసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లను తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్సి, ఎఐసిసి జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి, కేసి వేణుగోపాల్ లను కలిసి వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడగా సానుకూలంగా స్పందించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్సి, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి కి కేసు వేణుగోపాల్ లకు కృతజ్ఞతలు చేశారు.అనంతరం డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ టికెట్ తనకు కేటాయించాలని తన పార్టీలో కష్టపడిన వ్యక్తిగా పెద్దల సహకారంతో ఇన్ని సంవత్సరాలు గత ప్రభుత్వం ఎన్నో దుర్మార్గమైన ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ పై విషం చింపిన ఎదురు నిలిచి పార్టీ కోసం కష్టపడిన వ్యక్తుగా నేను నిలబడ్డాను అనేకమైన కేసులు పెట్టి నన్ను ఇబ్బందులు పెట్టిన భయపడకుండా వారికి ఎదురు వెలిచాను కార్యకర్తలను పెద్దల ఆశీర్వాదంతో వారికి అండగా నిలిచాను వరంగల్ లో ఒక కీలక పాత్ర పోషించాను కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వ్యక్తికి టికెట్ కేటాయించాలని వరంగల్ ప్రజల తరఫున వరంగల్ అభివృద్ధి కావాలన్నా కార్యకర్తలతోనే సాధ్యం.ఒక కార్యకర్తకు మీరు గుర్తింపు ఇస్తే వరంగల్ ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తారని అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపిస్తారని వరంగల్ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని కోరడమైనది అని డాక్టర్ రామకృష్ణ అన్నారు.

## సి సీ కెమెరాల ఏర్పాటుతో నేరస్తులకు చెక్ పెట్టవచ్చు...

**ఏ ఎస్ పి పారితోస్ పంకజ్ ఐపీఎస్.**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 1/ అక్షరం న్యూస్ : పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఇటీవల భద్రాచలం ఏ ఎస్ పి పారితోష్ పంకజ్ ఐపీఎస్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అందుకు ట్రాఫిక్ ఎస్ ఐ మధు ప్రసాద్ సీసీ కెమెరాల ఏర్పాటు యొక్క అవస్యకతపై పట్టణంలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అందుకు స్పందించిన ఆటో యూనియన్ నాయకులు మరియు ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 32 సీసీ కెమెరాలకు సహకారం అందించడంతో పట్టణంలో 32 సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు నూతన సీసీ కెమెరాలను ఏ ఎస్ పి పరిశీలించి అనంతరం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆటో యూనియన్ నాయకులను మరియు ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులను అభినందించారు .మరియు ఏ ఎస్ పి పారితోస్ పంకజ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులు, తదితరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇది ఈరోజు వరకు మాత్రమే కాకుండా ఈ కార్యక్రమం అనేది ఒక నిరంతర ప్రక్రియ గా ఉంటుందని తెలిపారు మరియు ప్రజలను చైతన్యపరిచి సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ని ప్రత్యేకంగా అభినందించారు .ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, టౌన్ ఎస్ఐ పీ.వీ.యన్.రావు, విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత ప్రచారానికి "చెక్"

- బెక్కంటి నృత్యానికి "బ్రేక్"
- ఆలయ ఈవో నిర్ణయం పట్ల వెల్లువెత్తుతున్న ప్రశంసలు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 1/ అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ ప్రతిష్ట ఉత్సవాల ప్రచారాన్ని పెంపొందిస్తూ భారతీయ సంస్కృతి సంప్రదాయ కళా నృత్యాలను ఈ తరం వారికి తెలిసే విధంగా ఉపయోగపడతాయి అన్న లక్ష్యంతో వివిధ స్వచ్ఛంద సంస్థలకు దేవస్థానం ఆలయ అధికారులు కార్యక్రమాలను నిర్వహించే అవకాశాన్ని కల్పిస్తూ ఉంటారు. ఈ అవకాశాన్ని కొంతమంది వ్యక్తిగత ప్రచారానికి సొంత లాభానికి ఈ వేదికను ఉపయో గించుకోవటం పట్ల సర్వత్ర విమర్శలు వెలిపడుతున్న నేపథ్యంలో భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయ ఈవో ఎల్ రమాదేవి తీసుకున్న నిర్ణయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 17వ తారీఖున జరగనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముందుగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వివిధ సాంస్కృతిక కళ బృందాలు నృత్యాన్ని ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తూ గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బెక్కంటి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ వారికి అవకాశం ఇస్తే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కళాకారులను ప్రోత్సహిస్తూ కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించి సంస్కృత కార్యక్రమాల విజయవంతంలో భాగస్వాములు అవ్వాల్సిన ట్రస్ట్ నిర్వాహకులు వ్యక్తిగత ప్రచారానికి పెద్ద పీట వేస్తూ దేవస్థానం ఆధ్వర్యంలో వారి వ్యక్తిగత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కళా నృత్య ప్రదర్శనలు నిర్మిస్తున్నట్టుగా ఆ ట్రస్టు నిర్వాకుడి నిలువెత్తు ఫోటో పెట్టుకొని దేవస్థాన ప్రతిష్టకు అపకీర్తి తెచ్చి పెట్టేలా వ్యక్తిగత ప్రచారాన్ని నిర్వహించడం పట్ల పట్టణంలోని ప్రముఖులు విస్మరాయునికి గురయ్యారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంటే అనేక రకాల స్వచ్ఛంద సంస్థలు అనేక రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది కానీ ఇటువంటి వ్యక్తిగత ప్రచారాన్ని ఏ సంఘం గాని ఏ సంస్థలు గాని నిర్వహించుకున్న దాఖలు లేవు ఈ నేపథ్యంలో ఈ వ్యక్తిగత ప్రచారంపై స్పందించిన ఆలయ ఈవో ఎల్ రమాదేవి వెంటనే వారికి ఇచ్చిన అనుమతిని రద్దులు చేస్తూ సంబంధిత బెక్కంటి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులకు నోటీసును జారీ చేశారు. నవమి సందర్భంగా జరిగే ఉత్సవాలను ఏ ఒక్కరి వ్యక్తిగత ప్రచారానికో వ్యక్తిగత సంస్థల ప్రచారానికి ఉపయోగిస్తే ఉపేక్షించేది లేదన్న సంకేతాలను ఈవో రమాదేవి ఇవ్వటం పట్ల యాత్రికులు రామ భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కలలపై సేవా రంగాలపై మక్కువ ఉంటే వాటిని ప్రోత్సహించే పద్ధతులలో మనం నిర్వహించే కార్యక్రమాలు ఉండాలి తప్ప వ్యక్తిగత ప్రతిష్ట కోసమో స్వలాభం కోసమో నిర్వహించే ఇటువంటి చారిటబుల్ ట్రస్టుల పట్ల అన్ని ప్రభుత్వ రంగ సంస్థల వారు ఇటువంటి కఠిన వైఖరితోనే ఉండాలని పలువురు కోరుతున్నారు. ఏదేమైనాప్పటికీ వ్యక్తిగత ప్రచారాలకు చెక్ పెడుతూ ఆలయ ఈఓ రమాదేవి తీసుకున్న నిర్ణయాన్ని అభినందించాల్సిందే.

## త్రివేణి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఎప్రిల్ 1/ అక్షరం న్యూస్ : త్రివేణి పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులు మూడు సంవత్సరాలు విజయవంతంగా ప్రీ ప్రైమరీని పూర్తి చేసినందుకు గ్రాడ్యుయేషన్ డే పట్టాను వారికి బహకరించడం జరిగినది. త్రివేణి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఎంతో సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ డాక్టర్ వీరన్న ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఈ డాక్టరేట్ పట్టా యొక్క విశిష్టతను తెలియజేప్పడం జరిగినది. త్రివేణి మేనేజ్మెంట్ వారు డాక్టరేట్ పట్టాను పీహెచ్డీ తరహాలో త్రివేణి పాఠశాలలో చదివే ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు ఆనవాయితీగా మూడు సంవత్సరాలు ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకుంటారు కాబట్టి వారికి విద్యారంగంలో తొలి దశ నుంచే పీహెచ్డీ పట్టా యొక్క గొప్పతనాన్ని తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన డాక్టర్ వీరన్న తల్లిదండ్రులకి విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు భవిష్యత్తులో ఏ విధంగా విద్యారంగంలో వారి యొక్క పిల్లలు ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేయడం జరిగినది. అదేవిధంగా ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించేటటువంటి త్రివేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జంగాల మంజుల గారు, ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమిక్ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇన్చార్జి సందీప్ రెడ్డి పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అనాథల కండగా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి..... కొమ్మ గిరి వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం భద్రాచల ఎప్రిల్ 1/ అక్షర్ న్యూస్ : పట్టణంలో అభాగ్యులైన అనాథలకు తమకున్న దాంట్లో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు భోజన సదుపాయం కల్పించటం జరిగిందని కొమ్మ గిరి వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాచల పట్టణంలో అనేకమంది ఒక పూట అన్నం తినడానికి దొరకక ఎందరో వృద్ధ దంపతులు ఇబ్బంది పడుతున్నారని, సేవ గుణం ఉన్న మానవతావాదులు ముందుకొచ్చి వృద్ధ దంపతులకు భోజన సదుపాయాన్ని అందించేందుకు సహకరించాలని వారు కోరారు. పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి పేద వృద్ధ వికలాంగుల అనాథల కోసం వారిని ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా సహకరిస్తుందని, ప్రతి ఒక్క మానవతావాది, హృదయం కలిగిన సేవాగుణం కలిగిన ప్రతి ఒక్కరు పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితికి సహకరించి ఆదరిస్తారని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి సభ్యులు భూక్య కిషన్, వినోద్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 1 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎం.బి గార్డెన్స్ లో ముస్లిం సోదరులకు ప్రతి ఏటా నిర్వహించే విధంగా పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ ఇఫ్తార్ విందులో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రా ప్రారంభం
- రైతులు కొనుగోలు కేంద్రని సద్వినియోగం చేసుకోవాలి
- వ్యవసాయ శాఖ క్షేత్రధికారి యశ్వంత్....




మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ఏప్రిల్ 01/ అక్షరం న్యూస్:-

రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని అధిక లాభాలను పొందాలని వ్యవసాయ శాఖ క్షేత్రధికారి యశ్వంత్ అన్నారు.సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొగుల్లపల్లి ఆధ్యర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ యశ్వంత్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం ధర నెంబర్ 1 గ్రేడు రూ.2203లు.రెండు వేల రెండు వందల మూడు రూపాయలు మరియు నెంబర్ 2 గ్రేడు రూ.2183లు మద్దతు ధరను కల్పిస్తుందని అన్నారు. రైతులు ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. వెంకన్న, విజేందర్, రైతులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి కొండ సురేఖ...





రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఏప్రిల్ - 01 (అక్షరం న్యూస్):

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజే శ్వరస్వామి వారిని తెలం గాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుటుంబ సభ్యులతో కలిసి సోమ వారం దర్శించుకున్నారు.మంత్రి కొండా సురేఖకు ఆలయ అర్చక బృందం, మరియు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అంతకుముందు వేములవాడ శాసనసభ్యు లు రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రి కుటుంబ సభ్యులు రాజన్నకు కోడే మొక్కు చెల్లించుకుని గర్భగుడిలో కొలువుదీరిన శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకు న్నారు.ఆలయ అర్చక బృందం సురేఖ కు, కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం గావించారు. ఆలయ అధికారులు మంత్రి కుటుంబ సభ్యుల తో పాటు స్థానిక శాసనస భ్యులు ఆది శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ లకు స్వామి వారి ప్రసాదం చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరిం చారు...

# పది సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులను పట్టించుకోని కెసిఆర్

- **కాంగ్రెస్ పార్టీ రైతులకు పెద్దపీట వేస్తుంది మంత్రి శ్రీధర్ బాబు**



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 01 అక్షరం న్యూస్

రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చేయొద్దని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు హితవు పలికారు. సోమవారం జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు అధికారంలో ఉన్న పది సంవత్సరాలపాటు రైతుల ను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు టేలండ్ ప్రాంత రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు తమ ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నామన్నారు కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి చుక్క నీరు కూడా రాలేదని మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు ఉనికికి ప్రమాదం ఏర్పడిందని ఈ పాపం గత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి మార్చ్ మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తున్నామన్నారు రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని ప్రతిపక్షాలు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తామన్నారు సాంకేతిక సమస్యలతో జీరో బిల్లు రాకుంటే సంబంధిత ఎంపీడీవో కార్యాలయం తో పాటు మున్సిపల్ కార్యాలయంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని, బిల్లు కట్టకుండా వారి సరఫరాను విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు ప్రకృతి వైపరీత్యం వల్ల కొంత పంట నష్టం జరిగిందని నిజంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందన్నారు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా ఇప్పటికే 35 కోట్ల ఫ్రీ టికెట్లు జారీ చేశామన్నారు 500 రూపాయలకే సిలిండర్ అందిస్తున్నామని ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచామని పెద్దపెల్లి జిల్లాలో 15 కోట్ల రూపాయల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకున్నారన్నారు ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని ఆరు గ్యారెంటీలో ప్రతి పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తామన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిందని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు ఐదు సంవత్సరాలలోపు ప్రతిపాక రిజర్వాయర్ను పూర్తి చేస్తామన్నారు సమాజంలో నాలుగో పిల్లర్ గా ఉన్న జర్నలిస్టులకు ఎన్నికల ముఖ్యగానే ఇంటి స్థలాలు ఇండ్ల మంజూరు పై నిర్ణయం తీసుకుంటామన్నారు ఫోన్ టాపింగ్ అతిపెద్ద నేరమని, చట్టానికి ఎవరూ అతీతులు కారని తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు అన్నారు మేము ఆరోపిస్తే కాంగ్రెస్ ఆరోపిస్తుందని గగ్గోలు పెడతారని కానీ బారాస పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య లిక్కర్ స్కాం ఫోన్ టాపింగ్ ఇతర అవినీతి ఆరోపణలపై ప్రజలకు జవాబు చెప్పలేకపోతున్నామని పోటీ నుండి తప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు మీడియా సమావేశంలో పెద్దపెల్లి రామగుండం ఎమ్మెల్యేలు విజయరమణారావు మక్కాన్సింగ్ తో పాటు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు దరఖాస్తు ఫీజు ను తగ్గించాలి...

- **టెట్ లో పాత ఫీజ్ విధానమేన కొనసాగించాలి.**
- **టెట్ ఫీజును రూ.2వేల నుంచి రూ.200లకు వెంటనే తగ్గించి నిరుద్యోగులకు ఉపశమనం కలిగించాలి.**
- **33 జిల్లాల్లో టెట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి.**
- **కావిరి అంజన్ రావు డిమాండ్**



మహబూబాబాద్ జిల్లా/గంగారం/ఏ(పిల్ 1/(అక్షరం న్యూస్)

ఉపాధ్యాయ అర్హత పరీక్ష టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ (టెట్)కు దరఖాస్తు ఫీజును రూ. 2వేల నుంచి రూ. 200 లకు వెంటనే తగ్గించి నిరుద్యోగులకు ఉపశమనం కలిగించాలి ఫీజు తగ్గింపు ప్రకటన తరువాతే దరఖాస్తులను తీసుకోవాలని,33 జిల్లాల్లో టెట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కన్నాయిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి కావిరి అంజన్ రావు టెట్,రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ ని,రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా కన్నాయి గూడెం మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి కావిరి అంజన్ రావు మాట్లాడుతూ విద్యా హక్కు (ఆర్టిఈ) చట్టం ప్రకారం,జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్ సి టి ఈ) రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం నిర్వహించే టెట్ పరీక్షలో అభ్యర్థి ఉతీర్ణత సాధిస్తేనే డిఎస్సిరాయడానికి అర్హులు అనే నిబంధనల మేరకు గత ప్రభుత్వంలో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' నిర్వహించారన్నారు. ఇప్పుడు టెట్ పరీక్ష దరఖాస్తు ఫీజు పెంపుతో పేద, మధ్యతరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందని వారు అన్నారు. గత ప్రభుత్వంలో టెట్ ఒక పేపరు దరఖాస్తు ఫీజు రూ. 200, రెండు పేపర్లకు రూ. 300 ఫీజుగా ఉండేదని అన్నారు.కానీ, ప్రస్తుత ప్రభుత్వం టెట్ పేపర్1కు రూ. 1,000, రెండు పేపర్ల ఫీజును రూ. 2,000 పెంచడం సరికాదని అన్నారు. కేవలం 11 జిల్లా కేంద్రాల్లోనే టెట్ పరీక్ష ఉంటుందని అధికారులు ప్రకటించారని, దీనివల్ల మిగతా జిల్లాల అభ్యర్థులకు దూరభారంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులెదుర్కొంటా రని అన్నారు.మొత్తం 33 జిల్లాల్లోనూ పరీక్షా కేంద్రాల ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అసలే నిరుద్యోగం,పలు పాఠశాలల్లో నామమాత్రపు వేతనముతో కుటుంబాన్ని పోషించుకుంటున్న ఉపాధ్యాయులు, మెగా డిఎస్ సి మీద ఆశలు పెంచుకొని, కోచింగ్ సెంటర్ల వెంటపడి కష్టపడి చదువుదామని అనుకుంటున్న సమయంలో ఈ ఫీజు వారికి భారంగా తయారైందని వారు ధ్వజమెత్తారు. అసలే డిఎస్సి మెటీరియల్ ప్రైవేట్ ఎడిషన్ రేట్లు విపరీతంగా పెరగడం, విపరీతమైన పోటీ అయినప్పటి ప్రయత్నం చేస్తున్న నిరుద్యోగులకు, మధ్యతరగతి వారికి ఈ ఫీజు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేశ పరీక్షల రుసుములు గతంలో కంటే తగ్గుతాయని భావించిన నిరుద్యోగులు నోటిఫికేషన్ చూసి నిరాశ చెందారన్నారు. అధిక ఫీజులు లేకుండా పోటీపరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిందని, ఇప్పుడు పెద్దమొత్తంలో ఫీజులు నిర్ణయించడం వలన నిరుద్యోగులు అసంతృప్తితో ఉన్నారన్నారు. ఏడు లక్షల మంది నిరుద్యోగుల సమస్యను పరిగణనలోకి తీసుకుని పెంచిన టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలని కావిరి అంజన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్ జన్మదిన రోజున సరుకులు పంపిణీ...





ఖమ్మం/వైరా ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్)

కరోనా అనంతరం ఎంతోమంది సరియైన పనులు దొరకక పనులు దొరికినప్పటికిని వారి ఆరోగ్య దృష్ట్యా సరిగా పనిచేయలేక ఆర్థిక పరిస్థితి సహకరించక సరియైన పోషణ లేక ఎంతోమంది అనారోగ్యానికి గురవుతున్నారని అటువంటి వారికి సహాయం చేయాలని ఉద్దేశంతో హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా మానవతా దృక్పథంతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వైరా మున్సిపాలిటీ మొదటి చైర్మన్ సూతకాని జైపాల్ పుట్టినరోజు పురస్కరించుకొని కొంతమందికైనా సహాయం చేయాలి అనే ఉద్దేశంతో వారి సహకారంతో నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు అందజేస్తూ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంల కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, తాడికొండ రాము, సంకా శ్రీనివాసరావు, మరికంటి రాంగోపాల్, నరసింహ చారి ధరావత్ మంగయ్య పాల్గొన్నారు.


# గొల్లపూడిలో వృద్ధులకు అన్నదానం..



ఖమ్మం /వైరా ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్)

వృద్ధాశ్రమానికి అవసరాలు తీర్చే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో వివిధ రకాలైన సేవలు అందిస్తున్నామని లైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు గొల్లపూడి వృద్ధాశ్రమం నందు బొజ్జ మురళీకృష్ణ వర్ధంతి సందర్భంగా వారి శ్రీమతి ధనలక్ష్మి, కుమారుడు శివకృష్ణ సహకారంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమార్తె మౌనిక అల్లుడు కొణతాలపల్లి సుజిత్, మనవడు సచేతన్ కృష్ణ, వియ్యంకుడు కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, మీల్స్ ఆన్ విల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, గంజినబోయిన రామకృష్ణ తాడికొండ రాము , ఆశ్రమ నిర్వాహకులు విజయ, నరసింహారావు ప్రసాద్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగా కూల్చిన ప్రహరిని పునర్ నిర్మించిన సింగరేణి అధికారులు..





గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ ఏప్రిల్ 1/అక్షరం న్యూస్:

రామగుండం ఏరియా 1లోని బస్ స్టాండ్ కాలనీలో క్వార్టర్స్ కు ప్రక్కనవున్న సరెండర్ ల్యాండ్ లో ఆక్రమణదారుడు ఇల్లు నిర్మించి దానినీ కమర్షియల్ భవనముగా మార్చి కాలనీ లోపల నుండి రోడ్డు ఉండగా,సింగరేణి కాంపౌండ్ వాల్ ను అక్రమంగా కూలగొట్టి పుట్ పాత్ నుఅక్రమించి మెట్లు కట్టడం చేయడమైనది.వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి తిరిగి గోడను పునర్ నిర్మించిన ఆక్రమణ దారుడు పై పోలీసు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎవరైనా సరే అక్రమంగా కంపెనీ ఆస్తులను ధ్వంసం చేసినా, కంపెనీ స్థలాలను ఆక్రమించిన కంపెని పరంగా చట్టపరమైన చర్యలను తీసుకుంటామని ఆర్.జి.1 జియం చింతల శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా బోళ్ళ గంగారావు జన్మదిన వేడుకలు




ఖమ్మం/ వైరా ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్)

వైరా పట్టణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ల గంగారావు పుట్టినరోజు వేడుకలను సోమవారం ద్వారకా నగర్ ప్రజలు, బి జి ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగారావు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉండాలన్నారు. బిజేఆర్ యూత్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కా బొర్రయ్యకు నివాళులర్పించిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొక్కా బసవయ్య సోదరుడు మొక్కా బొర్రయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన నివాసమందు దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ నాయకుడు బొడ్డు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి,

పొట్టేటి జనార్దన్ రెడ్డి, గొడుగునూరి శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట స్థానికులు ఉన్నారు.

## గ్రామకంఠం చెరువులను కాపాడాలని ఐబీ అధికారులకు ఫిర్యాదు చేసిన నాయకులు..



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల గ్రామాల పరిధిలో తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్. దశరద్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ స్థానిక నీటి కుంటలు చెరువుకు కొందరు ప్రబుద్ధులు గత గులాభి పాలనలో కబ్జా చేసి భూములు లేకున్నా 2016–2017సం,,లో రెవిన్యూ వసూల్ దార్ల సహాయ సహకారాలతో కె సీ ఆర్ రైతు బందు పాసుపుస్తకాలు సాగు భూములు అనీ పోంది, వాటిలోనే చేపల చెరువులను నిర్మించి మచ్చుకార్లుగా ఆ చెరువులకు వక్ర మార్గంలో ఋణములు పొందినట్లుగా విశ్వాసనియ సమాచారం. సోమవారం సంగటనలు పరిశీలించి మా గ్రామ పంచాయితీ రంగం బంజరు పరిదిలో గల సాయి చెరువునూ పరిశీలించి సదరు కొలనునూ కాపాడాలి అంటూ తల్లాడ ఐబి అధికారి వి, శ్రీనివాసరావుకీ మెమొరాండం అందించిన స్థానిక గ్రామస్తులు రైతులు ఎల్ హేచ్ పీ యస్ నాయకులు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల నాయకులు రవి నాయక్, కల్లూరు మండల భానోతు నందు నాయక్, భూక్యా శ్రీను నాయక్, యన్ జీ ఓ మా రత్నమ్మ స్వచ్చంద సేవా సొసైటీ,, నిర్వాహకులు ఇస్నపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి..



జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన.. ఎస్సై కొండలరావు

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నూతనకల్ ప్రీమియర్ లీగ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను తల్లాడ ఎస్సై కె. కొండలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందుండాలని చెడు అలవాటులకు దూరంగా ఉంటూ, గ్రామ గ్రామ అభివృద్ధిలో యువత భాగ్యస్వామ్యులు అవ్వాలని ఆయన కోరారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాణపు వెంకటయ్య, వరి కొల్లి రమేష్, ఎన్. పి .ఎల్ టోర్నీమెంట్ నిర్వాహకులు సలీం సుందర్,వంశీ,నెల్లూరి అనిల్,ఉదయ్ కిరణ్, తరుణ్ సాయి, క్రికెట్ ప్లేయర్స్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది కి పక్కాగా శిక్షణ అందించాలి..

**వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ – 01 (అక్షరం న్యూస్):

జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కి శిక్షణా తరగతులు సక్రమంగా వారికి పూర్తి అవగాహన ఉండేలా శిక్షణ కార్యక్రమం లు నిర్వహించాలని వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని ఎన్. ఐ .సి. సమావేశ మందిరంలో లో వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసీడింగ్ సహాయ ప్రిసీడింగ్ అధికారులు చేయవలసిన విధులపై సెక్టోరల్ అధికారులు మాస్టర్ ట్రైనర్లకు పి.పి.టి ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అర్.డి. ఓ. అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన ఉంటే పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా జరుగుతుందని అన్నారు.

పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.వివి ప్యాట్లు ప్రజలకు మరింత భరోసా కలిగించేందుకు భారత ఎన్నికల కమిషన్ 2017 నుంచి వాడకలోకి తీసుకుని వచ్చిందని, ఈవిఎం యంత్రాలకు వివి ప్యాట్ల కనెక్షన్ పకడ్బందీగా చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎంత్రాలను పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు ఉండేలా చూసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో సి.పి. ఓ /ట్రైనింగ్ నోడల్ అధికారి పి.బి. శ్రీనివాస చారి మాస్టర్ ట్రైనర్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు అండగా నిలవాలి..





- **కొణిజర్ల మండలం తీగల బంజరలో ఎండిపోయిన మొక్కజొన్న పంట చేలను**
- **ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి పరిశీలించిన ఎంపీ నామ నాగేశ్వరరావు**

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల రాష్ట్రంలో తాగు, సాగు నీటి ఇబ్బందులు తలెత్తి, పంటలు ఎండిపోయి ప్రజలు, రైతులు అల్లాడిపోతున్నారని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొణిజర్ల మండలం తీగల బంజరలో ఎంపీ నామ సోమవారం పర్యటించి, ఎండిపోయిన మొక్కజొన్న చేలను ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నామ మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ళలో ఎన్నడూ ఈ దుస్థితి లేదని అన్నారు. ఉన్నకాస్త పొలంలో మొక్కజొన్న సాగుచేస్తే నీళ్ళందక ఎండిపోయిందని బాధిత రైతు భూక్య శ్రీను దంపతులు ఆవేధన వ్యక్తం చేశారని చెప్పారు.నష్ట పోయిన రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు రైతు పక్షంగా ఉండి, పోరాడుతానని స్పష్టం చేశారు. ముందస్తు కార్యాచరణ లేకపోవడం వల్లనే ఈ దుస్థితి దాపురించిందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే ఖమ్మం జిల్లా వాణిని లోక్ సభలో వినిపించి, జిల్లా మరింత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు రాజకీయలకతీతంగా పని చేసి,తెలంగాణా, ఖమ్మం జిల్లా అభివృద్ధికి పని చేశానని గుర్తు చేశారు.నీళ్లు, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల జడ్పీటీసీ పోట్ల కవిత , శ్రీయుతులు ముత్యాల సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు , చల్లా మోహన్ రావు,డాక్టర్ కాపా మురళి, బోడేపూడి బాబు, పారుపల్లి రవి, విజయ్, వీరన్న,పొగుల శ్రీను, పాస%శీ%గులపాటి శ్రీను, బోడపోతుల బాబు,దరిపల్లి రామారావు, భూక్యా మాన్ సింగ్, రవీందర్ , చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, చీకటి రాంబాబు పాల్గొన్నారు.

### పోట్ల శ్రీనుకు నామ పరామర్శ..

జడ్పీటీసీ కవిత భర్త , బీఆర్ ఎస్ నాయకులు

పోట్ల శ్రీను అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం వారి ఇంటికి వెళ్లి శ్రీనును పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, నామ భరోసా కల్పించారు.

### వరప్రసాద్ కు నామ నాగేశ్వరరావు పరామర్శ...

ఖమ్మం ఉపేంద్రయ్య నగర్ లో నివాసం ఉంటున్న ఖమ్మం రూరల్ జడ్పీటీసీ యండవల్లి వరప్రసాద్ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. సోమవారం ఎంపీ నామ నాగేశ్వరరావు ఖమ్మంలోని వారింటికి వెళ్లి, ఆయన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, చిత్తారు సింహాద్రి యాదవ్, ముత్యాల వెంకట అప్పారావు , చీకటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ నిర్లక్ష్య ధోరణి





- **9వ వార్డులో 15 రోజుల క్రితం బోరు పైకి లేపమని వినతి**
- **మెటీరియల్ కాంట్రాక్టర్ తెప్పివ్వడం లేదని సమాధానం**
- **వేరే వార్డులో మెటీరియల్ తెప్పిచ్చి ఆర్డిఓ సాయి అధికారి వస్తే బోర్ ని పైకి లేపారు.**
- **ఆర్డీవో స్థాయి అధికారులు వస్తే బోర్ ని పైకి లేపియ్యటానికి మెటీరియల్ ఉంటది**

సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్ 01/ (అక్షరం న్యూస్):–

మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ 9వ వార్డు ప్రాథమిక సహకార సంఘం ఆఫీస్ ముందు బోరింగ్ కిందికి తగ్గుతుంది.ఆ విషయం పై మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ని అడగగా కమిషనర్ అశోక్ రెడ్డి చెప్పి బాగు చేసి ఇస్తానులే అని తెలిపారు.ఇదే విషయం మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి కి 15 రోజులు క్రితం 9వ వార్డులో బోరు కిందికి ఉన్నది పైకి లేపాలని తెలపగా మున్సిపల్ కమిషనర్ కి తెలియపరచగా పైకి లేపే మెటీరియల్ లేదు వచ్చినప్పుడే చేస్తామని సమాధానం చెప్పారుతన సిబ్బంది శానిటేషన్ ఆపరేటర్ సైదులు అడగగా కమిషనర్ మెటీరియల్ రాలేదని చెప్పమన్నాను అని తెలిపారు కాంట్రాక్టర్ మెటీరియల్ తేవడం లేదని మెటీరియల్ వచ్చినప్పుడు వేస్తామని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ మాత్రం ఈరోజు ఒక ఆర్డిఓ స్థాయి అధికారి వస్తే ఒక బోరు కిందికి ఉంటే ఆ వార్డులో మాత్రం మెటీరియల్ వచ్చి బోరు పైకి లేపారు ఆర్డీవో స్థాయి అధికారి వస్తేనే ఏ పనైనా చేస్తారని తెలిసింది

9వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఈ బోర్ గురించి ఎన్నిసార్లు చెప్పినా నాకు తెలవదు అన్నా మున్సిపాలిటీ వాళ్లకు చెప్పు అని చెప్పాడు 15 రోజులకు క్రితంమున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి తెలపగా బోర్ మెటీరియల్ రాలేదు కాంట్రాక్టర్ తెప్పివ్వటంలేదని తన సిబ్బంది తోసమాధానం చెప్పారు.9వ వార్డులో ఉన్న బోరు ప్రజలకు చాలా అవసరం గా ఉంది ఈ బోర్ ను వెంటనే పైకి లేపి మరమ్మతులు చేపించవలసిందిగా స్థానిక మహిళలు ప్రజలు కోరుతున్నారు కానీ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ పనులు చెప్పిన సరిగా చేయకపోతే ప్రజా ప్రతినిధుల కు తెలియపరిచిన పని చేయడం లేదు

మా తొమ్మిదవ వార్డు ప్రజలు ఎవరికీ తెలియపరచాలి. చెప్పాలి.మున్సిపల్ చైర్మన్ వెంటనే స్పందించి ఈ బోర్ ని రిపేర్ చేసేలా చూడాలని తెలిపారు.

ఇవ్వ రిపేర్ చేయడల పై స్థాయి అధికారులకు తెలుపుతామని 9వ వార్డు మహిళలు ప్రజలు తెలిపారు.

# టెట్ లో పాత ఫీజ్ విధానమేన కొనసాగించాలి

- **టెట్ ఫీజును రూ.2వేల నుంచి రూ.200లకు వెంటనే తగ్గించి నిరుద్యోగులకు ఉపశమనం కలిగించాలి.**
- **33 జిల్లాల్లో టెట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి.**
- **కావిరి అంజన్ రావు డిమాండ్**

మహబూబాబాద్ జిల్లా/గంగారం/ఏప్రిల్ 1 /(అక్షరం న్యూస్)

ఉపాధ్యాయ అర్హత పరీక్ష టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ (టెట్)కు దరఖాస్తు ఫీజును రూ. 2వేల నుంచి రూ. 200 లకు వెంటనే తగ్గించి నిరుద్యోగులకు ఉపశమనం కలిగించాలి ఫీజు తగ్గింపు ప్రకటన తరువాతే దరఖాస్తులను తీసుకోవాలని,33 జిల్లాల్లో టెట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కన్నాయిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి కావిరి అంజన్ రావు టెట్,రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ ని,రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా కన్నాయి గూడెం మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి కావిరి అంజన్ రావు మాట్లాడుతూ విద్యా హక్కు (ఆర్టిఈ) చట్టం ప్రకారం,జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్ సి టి ఈ) రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం నిర్వహించే టెట్ పరీక్షలో అభ్యర్థి ఉతీర్ణత సాధిస్తేనే డిఎస్సిరాయడానికి అర్హులు అనే నిబంధనల మేరకు గత ప్రభుత్వంలో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' నిర్వహించారన్నారు. ఇప్పుడు టెట్ పరీక్ష దరఖాస్తు ఫీజు పెంపుతో పేద, మధ్యతరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందని వారు అన్నారు. గత ప్రభుత్వంలో టెట్ ఒక పేపరు దరఖాస్తు ఫీజు రూ. 200, రెండు పేపర్లకు రూ. 300 ఫీజుగా ఉండేదని అన్నారు.కానీ, ప్రస్తుత ప్రభుత్వం టెట్ పేపర్1కు రూ. 1,000, రెండు పేపర్ల ఫీజును రూ. 2,000 పెంచడం సరికాదని అన్నారు. కేవలం 11 జిల్లా కేంద్రాల్లోనే టెట్ పరీక్ష ఉంటుందని అధికారులు ప్రకటించారని, దీనివల్ల మిగతా జిల్లాల అభ్యర్థులకు దూరభారంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులెదుర్కొంటా రని అన్నారు. మొత్తం 33 జిల్లాల్లోనూ పరీక్షా కేంద్రాల ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అసలే నిరుద్యోగం,పలు పాఠశాలల్లో నామమాత్రపు వేతనముతో కుటుంబాన్ని పోషించుకుంటున్న ఉపాధ్యాయులు, మెగా డిఎస్ సి మీద ఆశలు పెంచుకొని, కోచింగ్ సెంటర్ల వెంటపడి కష్టపడి చదువుదామని అనుకుంటున్న సమయంలో ఈ ఫీజు వారికి భారంగా తయారైందని వారు ధ్వజమెత్తారు. అసలే డిఎస్సి మెటీరియల్ ప్రైవేట్ ఎడిషన్ రేట్లు విపరీతంగా పెరగడం, విపరీతమైన పోటీ అయినప్పటి ప్రయత్నం చేస్తున్న నిరుద్యోగులకు, మధ్యతరగతి వారికి ఈ ఫీజు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేశ పరీక్షల రుసుములు గతంలో కంటే తగ్గుతాయని భావించిన నిరుద్యోగులు నోటిఫికేషన్ చూసి నిరాశ చెందారన్నారు. అధిక ఫీజులు లేకుండా పోటీపరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిందని, ఇప్పుడు పెద్దమొత్తంలో ఫీజులు నిర్ణయించడం వలన నిరుద్యోగులు అసంతృప్తితో ఉన్నారన్నారు. ఏడు లక్షల మంది నిరుద్యోగుల సమస్యను పరిగణనలోకి తీసుకుని పెంచిన టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలని కావిరి అంజన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశనం చేసిన కెసిఆర్

- **ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశనం చేసిన కెసిఆర్**
- **పంటల బీమా అమలు చేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ**
- **అబద్దాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లిన కెసిఆర్**
- **కరువు వచ్చిందే బిఆర్ఎస్ పాలనలోనే అన్న ఉత్తమ్**

హైదరాబాద్,ఏప్రిల్1/(అక్షరం న్యూస్)

కెసిఆర్ హయాంలో ఇరిగేషన్ రంగం సర్వనాశనం అయ్యిందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ రంగంలో కేసీఆర్ చేసిన దోపిడీ దేశంలో ఎవరూ చేయలేదన్నారు. జనగామ, సూర్యపేట జిల్లాలో కేసీఆర్ పర్యటించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శస్తూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కౌంటర్ ఇచ్చారు. నిన్న కేసీఆర్ అన్ని అబద్దాలే మాట్లాడారని మండిపడ్డారు. గాంధీ భవన్‌లో ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీ కంటే కేసీఆర్ హయాంలో తెలంగాణకు ఎక్కువ ద్రోహం జరిగిందన్నారు. పోలీస్ శాఖను ఎక్కువ మిస్ యూజ్ చేసింది కేసీఆరే అని విమర్శించారు. పోలీసులు న్యూట్రల్‌గా ఉండాలని ఇప్పుడు కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. కరువు వచ్చింది బీఆర్ఎస్ పాలనలోనే అని... దాన్ని సమర్థవంతంగా డీల్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ సర్కార్ హయాంలో రైతులకు పంట బీమా కల్పించలేదని.. .దేశంలో పంట బీమా కల్పించని ఏకైక సర్కార్ బీఆర్ఎస్ దేనని విమర్శించారు. వరదలు, కరువుతో పంట నష్టపోతే.. ఒకటి రెండు చోట్లకు వెళ్లి కేసీఆర్ డ్రామా చేశాడని.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. మైక్ పనిచేయకుంటే కరెంట్ పోయిందంటూ కేసీఆర్ అబద్దాలు మాట్లాడారని.. పవర్ విషయంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. 24 గంటల పవర్ పాలసీని కొనసాగిస్తున్నాం.. రాష్ట్రంలో పవర్ కట్స్ లేవని స్పష్టం చేశారు.కాళేశ్వరం గురించి మాట్లాడటానికి కేసీఆర్‌కు సిగ్గుండాలి. తలదించుకోవాలి.. ముందు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కాళేశ్వరంలో కమిషన్ల కోసం అంచనాలు పెంచారని చెప్పారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పజెప్పిందే కేసీఆర్ అని నిప్పులు చెరిగారు. కేసీఆర్, జగన్ దోస్తీతో తెలంగాణకు అన్యాయం జరిగిందని.. కృష్ణా నుంచి జగన్ అక్రమంగా నీళ్లను తరలిస్తున్నా కేసీఆర్ నోరు మెదపలేదని ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఏపీకి ఎక్కువ నీళ్లు తరలి వెళ్లాయన్నారు. కేసీఆర్ భయాందోళనలో ఉన్నాడు.. అందుకే పొలం బాట పట్టారని చెప్పారు. కేసీఆర్ పొంకనాలకు పోయి పార్టీని నాశనం చేశాడని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లలోనే కుప్పకూలిందని.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇన్ని మాటలు మాట్లాడుతున్న కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు పంట బీమా ఎందుకు కల్పించలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగారు. దేశంలో పంట బీమా కల్పించని ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్సేనని ధ్వజమెత్తారు. పార్లమెంటు ఎన్నికల తరువాత బిఆర్ఎస్ కనుమరుగుకావడం ఖాయమని జోస్యం చెప్పారు. 24 గంటల పవర్ పాలసీ కొనసాగిస్తున్నామని, నిమిషం పవర్ కట్స్ ఎక్కడా లేవన్నారు. తెలంగాణ రైతాంగం, ఇరిగేషన్‌ను సర్వనాశనం చేసి వ్యక్తి కెసిఆర్ అని, అందుకు ఆయన సిగ్గుపడాలి, తలదించుకోవాలి, తెలంగాణ జనాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ రంగాన్ని కెసిఆర్ నాశనం చేయడంతో పాటు దోపిడీ చేశారని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం గురించి మాట్లాడేందుకు కెసిఆర్‌కు సిగ్గుండాలని, కాళేశ్వరంలో కమిషన్ల కోసం అంచనాలు పెంచారని, కళ్ల ముందే కాళేశ్వరం కుంగినా మాట్లాడటం మూర్ఖత్వం కిందకు వస్తుందని ఉత్తమ్ ధ్వజమెత్తారు. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరన్నారు. పదేండ్లలో పంట నష్టం జరిగితే కేసీఆర్ రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పచెప్తామని బీఆర్ఎస్ చీఫ్ ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కేసీఆర్ - జగన్ కలిసి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలపై కుట్ర చేశారని ఆరోపించారు.

# కడియం రాజీనామా చేసి మాట్లాడాలి

- **పార్లమెంట్ ఎన్నికల్లో కడియంకు గట్టి బుద్ధి చెప్పాలి**
- **ఎన్నో విధాలుగగా ఆదుకున్న పార్టీకి ద్రోహం చేసి వెళ్లాడు**
- **దొంగ అన్న రేవంత్‌తోనే కండువా కప్పించుకోవడం సిగ్గుచేటు**
- **వరంగల్ పార్లమెంటరీ స్థాయి సమావేశంలో హరీష్ రావు విమర్శలు**

వరంగల్,ఏప్రిల్1అక్షరం న్యూస్)

స్టేషన్ ఘన్‌పూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత కార్యకర్తల్లో జోష్ ఎక్కువగా కనబడుతోంది. కసి ఎక్కువగా కనబడుతోంది. స్టేషన్ ఘన్‌పూర్ ఉప ఎన్నికలో పని చేసిన ఉత్సాహం ఇవాళ మీలో కనబడుతోంది. పార్టీకి ద్రోహం చేసిన కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలనే కసి కార్యకర్తల్లో కనబడుతుంది. ఆయన బిడ్డకు ఎంపీ టికెట్ తీసుకుని, అందరితో సమావేశాలు పెట్టించి చివరి క్షణంలో పార్టీ మారారు. ఇలాంటి ద్రోహులకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు హరీశ్‌రావు. పార్టీ మారడమంటే కార్యకర్తల మనోస్థైరాన్ని దెబ్బతీయడం, పార్టీని అవమానపరచడమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీ. ఆయన జీవితాంతం రుణపడి ఉన్న కూడా పార్టీకి తక్కువే. పార్టీ మారేది లేదు.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని పలు వేదికలపై చెప్పారు. అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటాను కానీ పార్టీ మారనని పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నీతి, నిజాయితీ, విలువలు ఉంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.పలు సందర్భాల్లో కడియం శ్రీహరి రేవంత్ రెడ్డిని దొంగతో పోల్చారు. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయనకున్న రేవంత్ మాటలకు కడియం కౌంటర్ ఇచ్చారు. రేవంత్ ఓ దొంగ అని తీవ్ర విమర్శలు చేసిన కడియం.. ఇవాళ అదే దొంగతో కాంగ్రెస్ కండువా కప్పించుకున్నాడు. ఈ వయసులో ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన నాడు పట్టుమని పది మంది లేరు. జయశంకర్ సార్ దీవెనతో ఉద్యమాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు కేసీఆర్. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తప్పకుండా అధికారంలోకి వస్తుంది. చరిత్ర చూస్తే కాంగ్రెస్ గవర్నమెంట్ ఏ రాష్ట్రంలో కూడా ఐదేండ్లు కంటే ఎక్కువ లేదు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఐదేండ్లు మాత్రమే ఉంది. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు హరీశ్‌రావు. రాష్ట్రంలోని బీజేపీ నేతలకు హరీశ్‌రావు చురకలంటించారు. వీళ్లే భక్తులు అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మనం కూడా దేవుళ్లను పూజిస్తామని, తాను రెండు నిమిషాల్లోనే హనుమాన్ చాలీసా చదివేస్తానని హరీశ్‌రావు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు చేసిందేమీ లేదు. బీజేపీ మాట వింటే జోడి.. వినకపోతే తెల్లారీ ఈడీ.. ఇది ఇవాళ ఈ దేశంలో రాజకీయ పరిస్థితి. విదేశాల్లో నల్లధనం తెస్తామని, ఒక్కొక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తామన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. ఈ పదేండ్లలో ఒక కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారు. నల్లచట్టాలు తెచ్చి రైతులను పొట్టన పెట్టుకుంది బీజేపీ ప్రభుత్వం. పెట్రోల్, డిజీల్ ధరలు పెంచారు. బీజేపీ పాలనలో ఈ దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం పెరిగింది. బీజేపీ పాలనలో సీబీఐ, ఈడీ కేసులు మాత్రం పెరిగాయని హరీశ్‌రావు మండిపడ్డారు.బీజేపోళ్లు ఏమన్న అంటే రామాలయం అంటారు. రాముడిని అందరం మొక్కుతాం. మనం కూడా హనుమాన్ చాలీసా చదువుతాం. బీజేపోళ్లకు వస్తదో.. రాదో తెల్వదు కానీ.. తాను హనుమాన్ చాలీసా రెండు నిమిషాల్లో చదువుతాను. హనుమాన్ చాలీసా చదవనిదే, పూజ చేయనిదే బయటకు వెళ్లం. దేవుడు అందరివాడు. బీజేపోళ్లకు మాత్రమే దేవుడు అన్నారని అనుకుంటారు. అద్భుతమైన యాదాద్రి కట్టారు కేసీఆర్. మనం కూడా అక్షింతలు పంచినట్టు.. ఇంటికో యాదాద్రి లడ్డూ పంచి రాజకీయాలు చేయలేదు. రాజకీయాలకు దేవుళ్లను వాడుకోలేదు. బీజేపీ నాయకులు చేసింది ఏం లేదు కాబట్టి మతం పేరిట రాజకీయాలను చేస్తున్నారు. జాతీయ పార్టీలకు గులాం గిరి చేసేవాళ్లు కావాల్నా.. తెలంగాణ గళం వినిపించే వాళ్లు కావాల్నా ఆలోచించాలి అని వరంగల్ ప్రజలకు హరీశ్‌రావు సూచించారు.

## బొగ్గు ఉత్పత్తిలో ఎన్టిపిసి లిమిటెడ్ 50% వృద్ధి

జ్యోతి నగర్ ఏప్రిల్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ, 0 నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ గత సంవత్సరంతో పోలిస్తే, ఈ వార్షికోత్సవంలో అన్ని గనులలో ఉత్పత్తిలో 50 శాతం విస్తరణతో పాటు బొగ్గు పంపకాలలో 55 శాతం వృద్ధిని సాధించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 422 బిలియన్ యూనిట్ల వార్షిక విద్యుత్ ఉత్పత్తిని కంపెనీ ఆల్ టైమ్ అత్యధికంగా నమోదు చేసింది.కంపెనీ ప్రకటన ప్రకారం, కంపెనీ 24.15 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గును రవాణా చేసింది. అదే సమయంలో బొగ్గు ఉత్పత్తి మార్చి 31, 2024 నాటికి 50 శాతం వృద్ధితో 34.88 మిలియన్ మెట్రిక్ టన్నుల వద్ద ఉంది.

బొగ్గు ఉత్పత్తిలో స్థిరమైన వృద్ధిని సాధించడానికి, సంస్థ అనేక వ్యూహాలు మరియు సాంకేతికతలను కూడా అమలు చేసింది. వీటిలో భద్రతా చర్యలను స్వీకరించడం, మెరుగైన గని ప్రణాళిక, పరికరాల ఆటోమేషన్, శ్రామికశక్తి శిక్షణ మరియు నిరంతర పర్యవేక్షణ మరియు విశ్లేషణ వ్యవస్థల అమలు ఉన్నాయి.

## ఆర్.జి-1 ఏరియాలో చివరి నెలలో 150 శాతం బొగ్గు ఉత్పత్తి



**జీఎం శ్రీ చింతల శ్రీనివాస్.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 1/అక్షరం న్యూస్:

రామగుండం ఏరియా -1 జియం చింతల శ్రీనివాస్ ఉత్పత్తి, ఉత్పాదకత ఆర్.జి 1 ఏరియాకు సంబందించిన వివరాలను సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు ఈ సందర్బంగా జీఎం చింతల శ్రీనివాస్ తెలియ జేస్తూ ఆర్.జి 1ఏరియాలో మార్చి మాసంలో 4,01,300 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకు గాను 6,01,779 టన్నులతో 150 శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.అదే విధంగా 2023-24 సంవత్సరంకు

ఆర్ జి 1 ఏరియాకు 43,80,000 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకు గాను 44,95,256 లక్షల టన్నులతో 103 శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.జిడికే ఓసి 5 నిర్ధేశించిన లక్ష్యాలను గడువుకు 29 రోజుల ముందే సాధించుకోవటం జరిగింది.అదే విధంగా చివరి 5 రోజులలు బొగ్గు రవాణా లో రికార్డ్ బద్దలు కొట్టటం జరిగిందని తెలిపారు.

చైర్మేన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐ ఆర్ ఎస్ ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉపాది కల్పినలో భాగంగా తిలక్ నగర్ డౌన్ నందు సింగరేణి స్కూల్ పాత భవనాన్ని ఆధునికరించి "స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్" ను త్వరలో ప్రారంభించు కోవటం జరుగుతుందని జిఎం తెలిపారు. తద్వారా గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు చక్కటి అవకాశం అవుతుందని అన్నారు.ఇందుకు సంబందించి చైర్మేన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇటివలే రెండు సార్లు "స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్" నిర్మాణ ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు.ఆర్.జి 1 ఏరియాలో ఇప్పటి వరకు 1680 మంది ఉద్యోగులకు మెడికల్ ఇంవాలిడేషన్ అవగా 1469 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని. అదే విధంగా 131 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవటం జరిగిందని తెలిపారు, 14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు 26 వేల చొప్పున ఇవ్వటం జరిగింది. ఇప్పటి వరకు ఆర్.జి-1 ఏరియాలో మొత్తం 1621 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జియం తెలిపారు.

సి.పి.ఆర్.ఏం.ఎస్ ద్వారా ఇప్పటి వరకు 5624 మందికి మెడికల్ కార్డ్ లను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిదని జీఎం తెలిపారు. వాటిలో 4856 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని,768 మంది ఇంకా రెన్యూవల్ చేయవలసి వుందని తెలిపారు.సింగరేణి కాలనీలకు శాశ్వత త్రాగు నీరు అందించుట లో భాగంగా జిడికే 1,3 ఇంక్లైన్ ఫ్యాన్ హౌస్ సమీపంలో "35 ఎం ఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల"నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.18 కోట్ల రూ.లతో వ్యయంతో 35 ఎం ఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల నిర్మాణం చేయటం జరుగుతుంది.రానున్న సంవత్సర కాలంలో ఇది పూర్తి చేయబడుతుంది.రామగుండం ఏరియా 1 లో నూతనంగా నిర్మిస్తున్న 17 ఎంఎల్డి మురుగు నీటి శుద్ధి ప్లాంట్ సివేజ్ ట్రిట్ మెంట్ ప్లాంట్ త్వరలోఅందుబాటు లోకి రానున్నది.వివిధ కాలనీల నుండి వచ్చిన మురుగు నిరు శుద్ధి చేసి వివిధ అవసరాలకు వినియోగించు కొనుటకు వీలుగా నీరు ఉపయోగ పడుతుందని, అధునిక సాంకేతికత పద్దతి ద్వారా మురుగు నీటిని శుద్ధి నీరుగా మార్చి వివిధ అవసరాలకు ఉపయోగకరంగా మార్చటం జరుగుతుందని జీఎం తెలిపారు.సమిష్టి కృషితో అందరం కలిసి ఆర్.జి.1 ఏరియాకు నిర్ధేశించిన లక్ష్యాలను 2023-24 సం.గాను 103 శాతం సాదించుకోవటం జరిగిందని తెలిపారు.ఇందుకు సహకరించిన అధికారులకు, సూపర్ వైజర్లకు, యూనియన్ నాయకులకు,ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులకు, ప్రెస్ అండ్ మీడియా గౌరవ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇదే స్పూర్తితో రాబోయే సంవత్సరం కంపెని నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తిని కలిసి కట్టుగా రక్షణ తో ఉత్పత్తి చేసి కంపెని అభివృద్ధిలో అందరం భాగాస్వాములము కావాలి కోరారు.

## ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం అమ్ముకోవాలి..

**ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి.**



కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్01(అక్షరం న్యూస్):

ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం అమ్ముకోవాలని ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి అన్నారు.సోమవారంమండలంలోని నల్లానితండలో ఐకేపీ,పౌరసరఫరాల శాఖ ల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరికాయలు కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తామని,ఐకేపీ కమిటీ మహిళలకు రైతులు,హమాలీలు సహకరించాలని ఏపిఏం కుమారస్వామి అన్నారు.ఇక్కడ ప్రత్యేక అధికారి,సీసీ జమున,సిఏ కిశోర్,వివోఏ నిర్మల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం..

- ఇచ్చిన ప్రతి హామీ అమలు పరుస్తా.. పశ్చిమ ఎమ్మెల్యే నాయినీ..



**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తాను శాయసక్తుల కృషి చేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజక వర్గం ఐదవ డివిజన్ లోని దాసరి వాడ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత బిఆర్ఎస్ ప్రభు త్వం మాదిరిగా మాటలు చెప్పడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నదని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు ఎండిపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలి



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 01(అక్షరం న్యూస్ ):** పంటలు ఎండిపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కరువు ప్రభావంతో పంటలు ఎండిపోయి, నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 20 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్డీవోకు బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతిలను ఘనంగా నిర్వహించాలి

**-అఖిలపక్ష కమిటీ నాయకులు వినతి**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్01/అక్షరం న్యూస్:**(మండల పరిధిలో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం మున్సిపాలిటీ కార్యాలయంలో మహనీయుల జయంతిలు ఘనంగా నిర్వహించాలని అఖిలపక్ష కమిటీ తరపున ఏఈ గోపాల్ కు వినతిపత్రం అందజేసి విన్నవించుకున్నారు. ఈ ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతిలు ఉన్నాయి. ఈ నెలలో 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అలాగే 11న మహాత్మా జ్యోతి భాపులే జయంతి ఉన్నది. కనుక మీరు మన అయిజ పట్టణంలోని మాదిగ వాడలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రభుత్వపరంగా రంగులు వేయించగలరని కోరుచున్నాము. అలాగే ఈనెల 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమం కూడా ఉన్నది కనుక ఆ విగ్రహానికి కూడా రంగులు వేసి ప్రభుత్వ పరంగా జయంతి నిర్వహించలానీ అని అయిజ మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న మున్సిపల్ ఏఈ గోపాల్ కు వినతిపత్రాన్ని అందజేసి కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. అఖిలపక్ష కమిటీ నాయకులు,ఆంజనేయులు,సుధాకర్ గౌడ్,శేఖర్ బాబు,వేమయ్య,అంజిబాబు,ప్రేమ్ కుమార్,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## వోట్ ఫర్ షూర్






**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 01/ అక్షరం న్యూస్ :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలో పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా వోట్ ఫర్ షూర్ అనే థీమ్ తో సోమవారం శానిటేషన్ సిబ్బందితో మున్సిపల్ కార్యాలయం నుంచి శంషాబాద్ బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నోడల్ ఆఫీసర్ శరత్ చంద్ర మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు ఓటు హక్కు అన్ని ఈ ఓటు హక్కు ద్వారానే గల్లీలో ఉండే వ్యక్తిని ఢిల్లీకి పంపవచ్చున్నారు. పార్లమెంటులో కూర్చునే వ్యక్తులను అసెంబ్లీలో కూర్చునే వ్యక్తులను శాసించేది ఈ ఓటు హక్కే అన్ని ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలని యువత లో చైతన్యం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కమీషనర్ సుమన్ రావు, కార్యాలయ సిబ్బంది, శానిటరీ జవాన్లు, స్వీపర్లు, కామాటీలు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి




**కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 01(అక్షరం న్యూస్):** తీవ్రమైన సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని అదుకొనెల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ తహిసిల్దార్ కు బిజెపి కోహెడ మండలశాఖ వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100.రోజుల్లో రైతులకు 2.లక్షల రుణమాఫీ, రైతుకు కౌలు రైతుల లకు ఎకరాకు 15.వేల ఇందిరమ్మ రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12.వేలు, పంట నష్టపోతే పంటనష్టపరిహారం, పంట కొనుగోలులో క్వింటాలుకు 500.బోనస్ హామీలు అమలుకు ఎందుకు జాప్యం చేస్తున్నారు వెంటనే హామీలు అమలు చేయాలని కోరుతూ బిజెపి కోహెడ మండలశాఖ నేతృత్వంలో సోమవారం కోహెడ తహిసిల్దార్ కార్యాలయంలో గిర్దవారు సురేందర్, హరీష్ కు వినతిపత్రం బిజెపి శ్రేణులతో కలిసి అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అందజేశారు.ఈ సందర్భంగా ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లోని తహిసిల్దార్ గార్లకు రైతుల సమస్యలపై వినతిపత్రాలు సమర్పించాలని బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి స్థానిక ఎంపీ బండి సంజయన్న గారి ఆదేశాల మేరకు ఇవ్వడం జరిగింది రేపు కరీంనగర్ లో బండి సంజయన్న రైతు సమస్యలపై దీక్ష చేపట్టారు అన్నారు భూగర్భ జలాలు అడుగంటుకపోయి సాగునీరు అందక పంటలు ఎండిపోయాయి ఇటీవిల కురిసిన వర్షాలతో పంట నష్టం జరిగింది ఎకరాకు 10.వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం చెల్లించాలేదని ఎకరాకు 20.నుండి 30.వేల వరకు పెట్టుబడి ఖర్చులు అవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన 10.వేలకు బదులుగా 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభైనందున ప్రతియేటా తాలు తేమ తరుగు పేరుతో 4.నుండి 6.కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారు మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు ప్రభుత్వం లో మీరే ఉన్నారు కాబట్టి మాట నిలుపుకోవాలని కోరారు వడ్లకు క్వింటాలు కు 500.బోనస్ ప్రకటించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా క్రింద రైతులతో పాటుగా కౌలు రైతులకు ఎకరాకు 15.వేలు భూమిలేని వ్యవసాయ కూలీలకు 12.వేలు ఇవ్వాలి రైతులకు 2.లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి ఎన్నికల్లో ఇచ్చిన హామిమేరకు రైతు కమిషన్ ఏర్పాటు చేయాలని సమగ్ర పంటల బిమాను అమలు చేసి రైతులతో పాటుగా రైతుకూలీలు భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని అమలు చేయాలని కొత్తసాగు విధానంతో పాటుగా పంటల సమగ్ర ప్రణాలికను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశం తో పాటుగా పిల్లి నర్సయ్య గౌడ్, జాలిగం రమేష్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, రామంచ రాంచంద్రరెడ్డి, కక్కర్ల దామోదర్ గౌడ్, కంది సత్యనారాయణ రెడ్డి, చేపూరి తిరుపతి, చిట్టిరెడ్డి జైపాల్ రెడ్డి, గాజుల వేంకటేశ్వర్లు, నాగు అజయ్, బండ సుమన్ యాదవ్, చిగురు సంజీవరెడ్డి, ఎడమల రాజు రెడ్డి, ఎసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కందుకూరు రాములు, ఉత్తునూరు శ్రీకాంత్,

# గిరిజన బిడ్డకు పెళ్ళికానుకగా కుట్టు మిషన్ బహుకరణ..




**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 1/అక్షరం న్యూస్:**కేసముద్రం పట్టణ కేంద్రం బడి తండాకు చెందిన రేష్మ- దేవా దంపతుల రిసెప్షన్ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి,తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ అయిన గిరిజన బిడ్డ రేష్మ కు పెళ్లి కానుకగా కుట్టు మిషన్ బహుకరించి అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.తల్లిదండ్రులను కోల్పోయిన గిరిజన బిడ్డ రేష్మ వివాహానికి తండావాసులు అందరూ వారికి తోచిన సహాయార్థం అందజేసి తన వివాహ వేడుకను ఘనంగా జరిపించి ఉదారతను చాటుకున్నారు. అంతేగాక పలువురు పెద్దలు వారికి తోచిన సహాయాన్ని అందజేసారు.ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రేష్మ ఆర్థికంగా బలపడానే ఉద్దేశంతో తన కాళ్లపై తాను నిలబడి ముందు చూపుగా తను ఎదగాలనే ఆలోచనతో జీవితంలో తనకంటూ ఒక పని కల్పించాలనే సేవా భావంతో జీవన భృతిగా ఉంటుందని కుట్టు మిషన్ ను బహుకరించడం పేదల పక్షాన తాను అందిస్తున్న సేవలు సహాయానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నాయని అన్నారు.సేవాగుణం కలిగిన సమ్మయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ రిసెప్షన్ వేడుకలో వీరితోపాటు చిట్ల సంపత్,అజ్మీర రమేష్,వాంకుడోత్ రాజా నాయక్,కొండేటి కళాధర్,ఆయుబ్,ఖాన్,గొట్టం రమేష్,భానోత్ బాలు,నాయక్, వాంకుడోత్ సీతారాం, భూక్య బిచ్చు,బానోత్ చక్రు,భూక్య దుశ్యంత్,భానోత్ రమేష్,బానోత్ మారుతి,గుగులోత్ విజయ్,రవి నాయక్,భరత్,భానోత్ వీరన్న,బడి తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.


# రాజ్యాంగ రక్షణకై తరలిరండి..



**-మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు..**

**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 01(అక్షరం న్యూస్ ):** రాజ్యాంగ రక్షణ కోసం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈనెల రెండవ తేదీ నుండి ఎనిమిదొవ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నిర్వహించనున్నట్లు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి బహుజన,దళిత, బలహీన వర్గాల ప్రజలు ఏకతాటి పైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సందర్భంగా అక్కన్నపేట హుస్నాబాద్ మండలాల్లో కరపత్రాలను ఆవిష్కరించినట్లు వెల్లడించారు. ఈనెల 8వ తేదీన హైదరాబాదులో జరగనున్న ముగింపు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలోయాస శ్రీనివాస్ అక్కన్నపేట మండల అధ్యక్షులు, బందెల హరీష్ బాబు హుస్నాబాద్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం సదానందం హుస్నాబాద్,అక్కన్నపేట మండలాల సోషల్ మీడియా సెక్రెటరీ నోముల బాలయ్య జిల్లా నాయకులు. సావుల వెంకటస్వామి మండల ఉపాధ్యక్షులు బూరుగు సతీష్ హుస్నాబాద్ టౌన్ ప్రధాన కార్యదర్శి మెండే వెంకటస్వామి అక్కన్నపేట మండల కార్యదర్శి జెల్ల రమేష్,హుస్నాబాద్ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ గొల్లపెల్లి వినోద్,మామిడి శేఖర్ సంస్కృతి జిల్లా నాయకులు మ్యాదర స్వామి, బత్తుల సాయికిరణ్, గ్యాదం రమేష్. బందెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి గూడెంలో కనకదుర్గమాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ) ఏప్రిల్ 1:** మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ మడికంటి మాదవి -మధు ఆధ్వర్యంలో దాతల సహకారంతో గ్రామంలో నూతనంగా పునర్ నిర్మాణం చేపట్టిన దుర్గామాత ఆలయంలో శ్రీ కనక దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహిం చారు.వేద పండితులైన సాయి శర్మ,చోల్లేటి సంతోష్ శర్మ, వరుణ్ శర్మ,సాకేత్ శర్మ,పిండి పోలు శ్రీనివాస శర్మలచే వేద మంత్రోచ్ఛారణల నడుమ కనక దుర్గామాత ఆలయ పునర్ నిర్మాణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడికంటి మాధవి -మధు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పూజాది కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పూజ కార్యక్రమాలు ముగిసిన అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎల్లా రెడ్డిగూడెం గ్రామానికి చెందిన విగ్రహ దాతలైన అనుముల సునీత-సుధాకర్ లను ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు.మంగళవారం గ్రామస్థులు అత్యంత భక్తి శ్రద్ధలతో కనకదుర్గమాత అమ్మవారికి బోనాలతో తరలివచ్చి గ్రామస్థుల ను పిల్లా పాపలతో,పాడి పంటలతో చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకుంటూ బోనాలు సమర్పించనున్నట్టు తెలిపారు.

ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఏ ఇంట చూసిన బంధువులతో సందడి వాతావరణం నెలకొంది, ప్రతి ఒక్కరూ దేవుని పట్ల ఆధ్యాత్మిక చింతనతో, భక్తి భావం కలిగి ఉండాలని వారన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ ఉప సర్పంచ్ గంపల కుమార్,కమిటీ సభ్యులు దిగోజు సాంబ చారి, భైరగోని బాలరాజ్ గౌడ్, ఆలేటి సాంబయ్య, పర్వత సుమన్, అనుముల రామచంద్రయ్య, పెంతల ఎల్లారెడ్డి, గంపల నరసయ్య, పెంతల మల్లారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరువు ఇచ్చింది బిఆర్ఎస్.. పట్టించుకోలేదు బిజెపి

- కేంద్రం సహాయానికి సమానంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహాయం చేస్తుంది
- నాలుగు నెలలుగా మాట్లాడని మాజీ ముఖ్యమంత్రి నేడు అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడు
- కరువు కాంగ్రెస్ తోనే వచ్చిందని, 200 మంది రైతులు చనిపోయారని కేసిఆర్ జ్ఞానం, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- కరువుకు, రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి సంబంధం ఏంటి
- చేతనైతే రాష్ట్రంలో ఏర్పడ్డ కరువు పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలి
- కానీ బిఆర్ఎస్, బిజెపి ఒకటే గొంతుకగా ఉండే విధంగా రాష్ట్రంలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి



**కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 01(అక్షరం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ తో సమానంగా నష్టపోయిన రైతంగాని అదుపునెందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని బండి సంజయ్ కేంద్రం నుండి ప్యాకేజీ తీసుకురావాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. కోహెడ మండలంలో సోమవారం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ నాలుగు నెలలుగా మాట్లాడని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నేడు బయటకు వచ్చి తమ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కోహెడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కరువు కాంగ్రెస్ తోనే వచ్చిందని, 200 మంది రైతులు చనిపోయారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జ్ఞానం, అవగాహన లేకుండా మాట్లాడుతున్నరాన్నారు. కరువుకు, రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. చేతనైతే రాష్ట్రంలో ఏర్పడ్డ కరువు పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి కేసిఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు. బిఆర్ఎస్, బిజెపి ఒకటే గొంతుకగా ఉండే విధంగా రాష్ట్రంలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. అక్కడ కేసిఆర్ రైతుల దగ్గరికి వెళ్లి మాట్లాడగానే, ఇక్కడ ఎంపి బండి సంజయ్ కల్లాల్లో పడ్డాడన్నారు. కల్లాల్లోకి వడ్లు రాకముందే ఎంపి బండి సంజయ్ వెళ్లి కల్లాల్లో పడ్డాడని, కల్లాల్లో వడ్లున్ననాడు, కల్లాల్లో అధిక తూకం జోకిననాడు బండి సంజయ్ ఎక్కడ కనబడలేదని ఎద్దేవ చేశారు. ఎన్నికలు రావడంతో డ్రామాలు మొదలుపెట్టాడని, ఆస్కార్ అవార్డు గ్రహీత బండి సంజయ్ అని తాము ముందే చెప్పామన్నారు. బండి సంజయ్ కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో కరువు పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులకు కేంద్రం నుండి నిధులు, ప్యాకేజీ తీసుకురావాలన్నారు. నష్టపోయిన రైతులకు కేంద్రం నుండి ఎకరానికి ఎంత సహాయం ఇప్పిస్తే, అంతకు సమానంగా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

## తమిళనాడు ఓపెన్ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్





- 2024 సత్తా చాటిన క్రీడాకారులు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 01/ అక్షరం న్యూస్ :** ఆదివారం చెన్నైలో షటిల్ మాస్టర్ బ్యాడ్మింటన్ అకాడమీ లో జరిగిన తమిళనాడు ఓపెన్ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ - 2024 లో అండర్ 9 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో సాన్వీ లట్టాల అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంది. సెమీ ఫైనల్ మాచ్ లో తనీషా అగర్వాల్ మీద 21/10, 21/14 గెలిచి ఫైనల్ కు చేరుకుంది. ఫైనల్ లో రియా మీద 21/19,18/21, 21/14 స్కోర్ తో పోరాడి గెలిచింది. అండర్ 11 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో పోరాడి 22/24, 19/21 స్కోర్ తో సెమీ ఫైనల్ లో ఓడిపోయి ఫైనల్ లో పాల్గొనే అవకాశం చేజార్చుకుంది. ఈ సందర్భంగా విజేతలకు కంబాయ్ స్పోర్ట్స్ వారు ట్రోఫీ మరియు సర్టిఫికెట్ తో పాటు గోల్డ్ కాయిన్ మరియు బ్యాడ్మింటన్ కిట్ బాగ్ కూడా బహుకరించారు. ఈ సందర్భంగా సాన్వి లట్టాలని మ్యాచ్ పాయింట్ చైర్మన్, హెడ్ కోచ్ వేణు ముప్పాల భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం వేణు ముప్పాల మాట్లాడుతూ.. బ్యాడ్మింటన్ లో తల్లిదండ్రులు, ముఖ్యంగా అమ్మాయిలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని అన్నారు. రోజుకు 6 నుంచి 8 గంటలు ప్రాక్టీస్ చేస్తూ సరైన నిద్ర, పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. అప్పుడే మనకు ఖచ్చితంగా రిజల్ట్స్ వస్తాయని దానికి ఉదాహరణ సాన్వి లట్టాల అని తెలిపారు. ఈ వేసవిలో ఏప్రిల్ 10 వ తేదీ నుంచి సమ్మర్ క్యాంప్ పెడుతున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని తెలిపారు.

## బాబుల్‌రెడ్డినగర్‌లో రోడ్డు ప్యాచ్‌వర్క్ సమస్యను పరిష్కరించిన అధికారులు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 01/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బాబుల్ రెడ్డి నగర్ లో నెలకొన్న రోడ్డు ప్యాచ్ వర్క్ సమస్యను సోమవారం పరిష్కరించారు. గత పది రోజుల క్రితం సమస్యను పరిష్కరించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను బాబుల్‌రెడ్డినగర్ యువకులు కోరడంతో సోమవారం సమస్యను పరిష్కరించారు. అందులో భాగంగా అదికారులు బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ టెంపుల్ నుంచి హనుమాన్ చౌరస్తా వరకు ఉన్న గుంతలు ఉన్న వాటిని డాంబర్ తో గుంతలను పూడ్చివేసి, ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేశారు. త్వరగా సమస్య పరిష్కరించినందుకు స్థానికులు, యువకులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రాజేష్, శివ, మల్లేష్ రమేష్ రెడ్డి, ప్రవీణ్, సన్నీ, కోలపల్లి శ్రీనివాస్, ఏర్వ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి నల్లమట్టి అక్రమ రవాణా..

- గుట్టుగా ఇటుక బట్టీలకు చేరవేస్తున్న అక్రమార్కులు
- చెరువులను తోడేస్తున్నా.. పట్టించుకోని అధికార యంత్రాంగం



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 01(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో అర్ధరాత్రి విచ్చలవిడిగా నల్లమట్టి అక్రమ రవాణా జరుగుతోంది. ఏలాంటి అనుమతులు లేకుండా కొందరు గ్రామ శివారులోని కొచ్చెరువు నుండి నల్లమట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చెరువులో మట్టిని తవ్వి ఇటుక బట్టీల నిర్వహకులకు వేల రూపాయలకు అమ్ముకుంటున్నట్లు తెలుస్తుంది. అక్రమ వ్యాపారానికి అర్ధరాత్రి సరియైన సమయమని భావించిన అక్రమార్కులు పెద్ద ఎత్తున దందా కొనసాగిస్తున్నారు. ట్రాక్టర్లను అధిక వేగంతో నడుపుతూ రోడ్ల పక్కన పడ్డ మట్టి ఆనవాళ్లు సైతం కనిపించకుండా బైకులతో వచ్చి తీసివేస్తున్నట్లు సమాచారం. రాత్రి వేళల్లో ఎవరు అడ్డుకునేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా దందా కొనసాగుతోందని తెలుస్తోంది. విలువైన నల్లమట్టి ఇటుకల తయారీకి అమ్ముకుంటూ లక్షల రూపాయలు జేబులో వేసుకుంటున్నట్లు స్థానికంగా చర్చ నడుస్తుంది. గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా నడుస్తున్న అక్రమ మట్టి రవాణాను కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందనే విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి.

మండలంలో అక్రమ మట్టి రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ వ్యాపారంపై సంబంధిత అధికారులు నిఘా పెట్టి కట్టడి చేయాల్సిన అవసరముందని పలువురు కోరుతున్నారు.

## కడియం శ్రీహరిని కలిసిన పీఏసీఎస్ చైర్మెన్లు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 1:** కాంగ్రెస్ పార్టీలో చేరిన స్టేషన్ ఘనాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కడియం కావ్యను హన్మకొండలోని వారి నివాసంలో మండలంలోని నిడిగొండ, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మెన్లు గంగిడి నర్సింహా రెడ్డి, చీమలపాటి రవిందర్ సోమవారం మర్యాదపూర్వకంగా కిలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో రఘునాథపల్లి ఎం పీటీసీ పెర్నె ఉషరవి,గాదె మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం యాత్రికులకు మంచినీరు మజ్జిగ పంపిణీ



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్01/అక్షరం న్యూస్:** మండల పరిధిలో(అయిజ మండలం దేవబండ గ్రామానికి చెందిన మొబైల్ షాప్ నరసింహులు గౌడ్ కర్ణాటక బీజాపూర్ నుండి శ్రీశైలంకి పాదయాత్ర ద్వారా వెళుతున్న యాత్రికులకు సోమవారం దేవ బండ క్రాస్ రోడ్డు సమీపంలో గల మామిడి తోట దగ్గర మజ్జిగ మంచినీరు అందించారు కార్యక్రమంలో దేవబండ గ్రామానికి చెందిన సుదర్శన్ గౌడ్ కురువ నాగన్న బోయ రమేష్ అయిజ తెలుగు విక్రమ్ లు పాల్గొన్నారు.


## ప్రత్యేక ఆకర్షణగా గిరక బండ్ల పోటీలు



**గద్వాల జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్01/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ పట్టణంలో ఎంబి బెతెల్ చర్చ్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా 5 బండ్ల గిరికల బండ్ల పోటీలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు ఈ పోటీలను ఎంపీ చర్చ్ ఫాదర్ రెవరెండ్ సీమోను ప్రారంభించారు. ఈ పోటీలకు మొదటి బహుమతి దాత మీసేవ హనుమన్న, 20000 రెండవ బహుమతి నాలుగో వార్డ్ కౌన్సిలర్ గజ్జి నాగమ్మ, 15000,మూడో బహుమతి గిత్తల దేవరాజు10000,నాలుగో బహుమతి ఎంబిబిఎల్ సంఘం 8000, అయిదవ బహుమతి 15 వార్డు కౌన్సిలర్ గోరంట్ల రాణమ్మ 6000 ఇచ్చారు. బండ్ల గిరక పోటీల్లో మొదటి సాధించిన వారు 1) ఏ శాసనం %ం/శీ% బడదల మాణిక్యం, రెండవ బహుమతి సాధించినవారు గొల్ల వెంకటేష్ సన్నాఫ్ గొల్ల భీమరాయుడు, మూడ బహుమతి సాధించిన వారు దుబ్బ జమ్మన్న గారి విజయ్ సన్నాఫ్ గుండన్న, నాలుగో బహుమతి సాధించినవారు,బోయ మహేష్, ఐదవ బహుమతి సాధించినవారు తెలుగు రాకేష్ సన్నాఫ్ గోపాల్, ప్రైజ్ మనీ దాతలు బహుమతులను అందించారు. ఈ పోటీలను ఉత్సాహంగా ప్రజలు వీక్షించారు.

## రంజాన్ వేడుకలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి

- తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 01/ అక్షరం న్యూస్ : రంజాన్ వేడుకలు మనలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. రంజాన్ మాసం పర్వదినాలను పురస్కరించుకొని శంషాబాద్ లో ముస్లిం సోదరుడు ఎండి అఫ్రోజ్, బషీర్ భాయ్ ఇఫ్తార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎండి అఫ్రోజ్ ఆహ్వానం మేరకు ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు ఫ్రూట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్ కుమార్, శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, అంకం శ్రీవాస్, ప్రవీణ్ యాదవ్, బంగారు కుమార్, బి శ్రీనివాస్ యాదవ్, కొత్త రాకేష్, కిరణ్, శివ యాదవ్, వినోద్, ప్రభుచారి, పవన్, శ్రీను, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి కేటీఆర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 01/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మనవరాలు వివాహం శంషాబాద్ జెడి కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కేటీఆర్, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్1:** మండల కేంద్రానికి చెందిన నిరుపేదలైన ఐలయ్య - ఎల్లమ్మ దంపతుల కూతురు మమత వివాహం పురస్కరించుకొని ఉప్పల ఫౌండేషన్ చేయూత అందించింది. సోమవారం హైదరాబాద్ నాగోల్ ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త తన నివాసానికి రప్పించుకొని పేదరికానికి చెందిన అడబిడ్డ పెళ్లికి మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేసి దాతృత్వం చాటారు. ఈ సందర్భంగా యువతి తండ్రి అయిలయ్య ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు పోకల శివకుమార్, బ్రదర్ సురేష్ తదితరులు ఉన్నారు.



# జాగ్రత్తలతో వడదెబ్బకు చెక్..

- వంగర వైద్యాధికారి డాక్టర్ రుబీనా

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 01(అక్షరం న్యూస్):** ఎండల తీవ్రత రోజు రోజుకీ పెరుగుతుండడంతో వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వంగర ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ రుబీనా తెలిపారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నాయని అత్యవసరమైతే తప్ప ఎండలో బయటికి వెళ్ళకూడదని ప్రజలకు సూచించారు. ఒకవేళ బయటికి వెళ్తే గొడుగు, టోపీ, రూమలు లాంటివి ధరించాలని,ఎవరికైనా వడదెబ్బ తగిలితే వెంటనే శరీరంలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగడం, తీవ్ర తలనొప్పి, నాలుక ఎండిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. ఒక్కోసారి పాక్షిక, పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్తారని, అలాంటప్పుడు వెంటనే 108 కి ఫోన్ చేసి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి ఏఎన్ఎం, ఆశ కార్యకర్త వద్ద ఓఆర్ఎస్ లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఎండల దృష్ట్యా బయటికి రాకుండా ఉండాలని కోరారు. అనంతరం



గ్రామస్తులకు వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహమాన్, కే ఎల్ ఎన్ స్వామి, విమల, స్వరూప, స్వరూప రాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాల్లో బీటలు.. రైతన్న అరణ్య రోదన





- రైతన్నకు సాగునీటి కష్టాలు..
- సాగునీరు లేక ఎండుతున్న పంటలు
- ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకుల వినతి

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 01 (అక్షరం న్యూస్):** సాగు నీరు లేక వరి చేలు బీటలు వారిన పరిస్థితి భీమదేవరపల్లి మండలంలో నెలకొంది. నీరందక వందల ఎకరాల్లో వరి పంట ఎండిపోతున్నాయి. మండలంలోని ముల్కనూర్, భీమదేవరపల్లి, గొల్లపల్లి, ముస్తఫా పూర్, కొత్తకొండ, మల్లారం, గట్ల నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో వరి చేలు నీరందక రంగుమారాయి. భూగర్భ జలాలు ఎండిపోవడంతో బోర్లలో, బావుల్లో నీరు లేక రైతన్న సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నాడు. మండలంలోని చేతి కందిన వరి పొలాల్లో నీరు లేక పొలాలు ఎండిపోతుంటే రైతుల గుండెల్లో గుబులు రేపుతోంది. దీంతో చేసేదేమీ లేక రైతన్నలు పంట పొలాల్లో పశువులను మేపుతున్నారు. రైతన్నలను ఆదుకోవాలని భీమదేవరపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సోమవారం రెవిన్యూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తీవ్రమైన సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. మండలంలోని రైతన్నలు పంటలు ఎండిపోయి తీవ్ర దుఃఖంలో మునిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు పరిహారం చెల్లించి అన్నదాతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, శ్రీ రామోజీ శ్రీనివాస్, దొంగల వేణు, అంబిర్ కవిత, మెట్టు అశోక్, పిల్లి రవీందర్, బైరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయండి

**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 01(అక్షరం న్యూస్):** జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రామాన రావు మరియు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 250 గల ఇళ్లస్థలం ప్రతి జూన్ 2 తారీకున ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం కేవలం కేసులు ఉన్నవాళ్లే కాకుండా ఉద్యమంలో క్రియాశీలక పాత్రలో పోషించిన అందరికీ కూడా ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని తమను రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కల్పించాలని పోరా దానికి స్పందించిన మంత్రి సమయం తీసుకుని కలవడానికి అవకాశం కల్పిస్తానని చెప్పడం జరిగింది అని పెద్దపల్లి జిల్లాలో ఉద్యమకారులకు ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు అంతా ప్రభుత్వంనికి అండగా ఉంటామని రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పని చేస్తామని చెప్పడం జరిగింది శాసనసభ్యులు చెన్నూరు నియోజకవర్గ గడ్డం వివేక్ ఫోన్ ద్వారా ఉద్యమకారులకు అండగా ఉంటానని తెలియచెప్పినందుకు వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేయడం జరిగింది అని గత శాసనసభ ఎన్నికలలో కూడా ఉద్యమకారుల అందరము అండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా కృషి చేయడం జరిగింది అని అన్నారు ఉద్యమకారులను అందరము అదే రీతిలో కలిసికట్టుగా పనిచేసి పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి శ్రీ గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని కాంగ్రెస్ పార్టీకి విశ్వాస



పాత్రునిల ఉంటామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్ , పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు దెబ్బట చంద్రకళ , పెద్దపెల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మాధవరపు ఆంజనేయరావు , జిల్లా నాయకులు సాతూరి రాజేశం , పెంచాల మల్లయ్య , అమ్ముల మల్లయ్య , ముద్దమల్ల రమేష్ , కాంతల సమ్మిరెడ్డి ,చింతకుంట వెంకటరెడ్డి , తొట్ల రాములు ,మాచర్ల రవి గౌడ్ , జూపాక ఐలయ్య గౌడ్ , జూన్వాల తిరుపతి , రౌతు సందీప్ , మాద నారాయణరెడ్డి నూనె రాజేశం గోగుల రాజిరెడ్డి చంటి నరసమ్మ ఎండి ఖతీజ సంటి పద్మ పెరకసుమ వడ్లూరి హరిత మిట్టపల్లి దుర్గమ్మ ఘన వేణి రాజేశ్వరిరమాదేవి కొండ్ర తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్.
- పిల్లలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసిన వైద్య బృందం.
- డిప్యూటీ జిల్లా వైద్యాధికారి కృపారాణి.
- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో తబితా ఆశ్రమంలో వైద్య శిబిరం.
- మద్దెల దినేష్.

**గోదావరిఖని ప్రతినిధి/(రామగుండం)/పెద్దపల్లి ఏప్రిల్1/అక్షరం న్యూస్:** ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత ఉందని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్
సి హెచ్ శ్రీకాంత్, జిల్లా డిప్యూటీ వైద్య అధికారి కృపారాణి లు సూచించారు.

సోమవారం రోజున రామగుండంలోని తబితా పిల్లల ఆశ్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆద్వర్యంలో రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ సహకారంతో నేడు జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ కృపరాణి,మెడికల్ ఆఫీసర్ పారిజాతం,సైకాలజిస్ట్ డాక్టర్ సాధ్వి మైథిలి, డాక్టర్ మహాలక్ష్మి,సూపర్వైజర్ సమ్మయ్య,ఫర్మసిస్ట్ దివ్య శ్రుతి,లక్ష్మి రాణి,తిరుమల,తో పాటు ఏ ఎన్ ఎం ఆశ వర్కర్లు స్టాఫ్ నర్సులు హాజరై పిల్లలకు వైద్య పరీక్షలు చేసి అనంతరం మందులు పంపిణీ చేశారు.

నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆశ్రమ పిల్లలకు అండగా మద్దెల దినేష్ టీంనీ అభినందించారు. మద్దెల దినేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కృపరాణి మాట్లడుతూ చదువుతో పాటు అన్ని రంగాల్లో పిల్లలు ముందు ఉండాలని ముఖ్యంగా ఆరోగ్యంగా ఉండాలని పిల్లలకు



సూచించారు. అనంతరం సామాజిక కార్యకర్త మాతంగి సునిత మాట్లాడుతూ ఆశ్రమ పిల్లలకు అన్ని రకాలుగా అండగా నిలవడం గొప్ప విషయమని మా వంతు నిరంతరం మాతంగి ఫౌండేషన్ నుండి పిల్లలకు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

దినేష్ వైద్యాధికార్లతో మాట్లాడి పిల్లలకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు.

అదే విధంగా పిల్లలందరికీ పండ్లు బిస్కెట్స్, పంపిణీ చేయడం జరిగిందన్నారు. కమిషనర్ కి ముఖ్యంగా జిల్లా వైద్యాధికారులకు స్థానికంగా విచ్చేసిన వైద్య సిబ్బందికి పేరు పేరున ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ తరుపున దినేష్ ధన్యవాదాలు తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు కొమ్మంచందు యాదవ్,ఊహ,శారద,ఏర్రాల రాజయ్య,రేణికుంట్ల నరేంద్ర,శ్రీనివాస్,ఆశ్రమ నిర్వహకులు వీరేంద్ర నాయక్ విమల తదితరులు పాల్గొన్నారు.

## మద్యపానం దుకాణం నిర్వహిస్తే కఠిన చర్యలు

- ఎస్. ఐ. శ్రీకాంత్

**మద్నూర్ /ఏప్రిల్ 01( అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** రాష్ట్ర వ్యాప్తంగా మద్యం బెల్టు షాపులు అనుమతులు లేకపోవడం మరో వైపు పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం తో పోలీస్ సిబ్బంది కనుకు లేకుండా బెల్టు షాపులపై ఉక్కు పాదం మోపడం జరుగుతుంది. సోమవారం రోజున డో%శీ%గ్లీ మండలం మారేపల్లి గ్రామంలో మద్నూర్ ఎస్. ఐ. శ్రీకాంత్ బెల్టు షాపులపై దాడి చేసి మధ్య పానం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బెల్టు షాపులో



ఆయా రకాల మధ్య పానం పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారు అంచనా 3500 రూపాయలు ఉంటదని తెలిపారు. రాజు తన కిరాణా షాపులో మద్యం బాటిల్లు అమ్ముతుండగా పోలీస్ సిబ్బంది పట్టుకోవడం జరిగింది. గ్రామాలలో ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తున్న మద్యం అమ్మితేయ్ వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్. ఐ. శ్రీకాంత్, కానిస్టేబుల్ విట్టల్ బెల్టు షాపు పై దాడి నిర్వహించడం జరిగింది. గ్రామాలలో ప్రజలు సోదరా భావం తో కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఎవరు కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. సామజిక సేవాలు నిర్వహిస్తున్న గ్రామ పేరు ప్రకృత సాధించాలని గ్రామ ప్రజలకు ఎస్. ఐ. శ్రీకాంత్ సూచించడం జరిగింది.

## కీలకనేత పర్శ హన్మాండ్లు దంపతులతో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి సంప్రదింపులు

- కాంగ్రెస్ పార్టీ లోకి రావాలని ఇంటికి వెళ్లి ఆహ్వానం
- తమ సన్నిహితులతో చర్చించి త్వరలో నిర్ణయం ప్రకటిస్తానని చెప్పిన పర్శ హన్మాండ్లు దంపతులు

**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట /ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల నియోజకవర్గం లో రాజకీయ సమీకరణాలు శర వేగంగా
మారుతున్నాయి. జిల్లా లో బీసీ ఉద్యమ కారుడిగా,ముదిరాజ్ సామాజిక వర్గనాయకుడిగా జిల్లా వ్యాప్తంగా బలమైన నేతగా పేరున్న పర్శ హన్మాండ్లు దంపతులతో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సంప్రదింపులు జరపడం సంచలనం
గామారింది. మాజీ మంత్రి కే టీ ఆర్ కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న పర్శ హన్మాండ్లు ఇంటికి కేకే మహేందర్ రెడ్డి వెళ్లి కాంగ్రెస్



పార్టీ లోకి ఆహ్వానించినట్లు సమాచారం,తన సన్నిహితుల తో చర్చించి నిర్ణయం చెపుతానని అన్నట్లు తెలిసింది,పర్శ హన్మాండ్లు బీసీ ఉద్యమ కారుడిగా గత మూడు దశబ్దాలుగా పోరాడుతు. పలు ప్రజా సమస్యల పై పోరాడి రెండు సార్లు జైలుకు వెళ్లిన చరిత్ర,భార్య పర్శ స్నేహలత గతం లో శ్రీగాధ సర్పంచిగా పనిచేసి ప్రస్తుతం కోళ్లమద్ది ఎం పి టి సీ గా కొనసాగుతున్నారు,2014 లో కాంగ్రెస్ భిఫా%శీ% పై గంభీరావుపెట్ జడ్ పి టి సీ గా పోటీ చేసి 10 వేయిల ఓట్లు సాధించి స్వల్ప తేడా తో ఓటమి చెందారు,పర్శ హన్మాండ్లు దంపతులు కాంగ్రెస్ పార్టీ లో చేరితే జిల్ల మరియు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున బలోపేతం అవుతూ%శీ%దని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కోనసాగింపు

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు..
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి)

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ ఏప్రిల్ 1/అక్షరం న్యూస్:** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం



సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2024 నుండి 01-05-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపిసి,188,హైదరాబాద్ నగర పోలీసు చట్టం,ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు...**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడిగించా మని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్లు వినియోగిస్తు న్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ నిషేధాజ్ఞలు 01-04-2024 నుండి 01-05-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం,ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## జవహర్ నవోదయకు కంచనపల్లి విద్యార్థి ఎంపిక

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 1:** మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న కంచనపల్లి గ్రామానికి చెందిన వల్లాల జగద్వీప్ అనే విద్యార్థి జవహర్ నవోదయలో 6వ తరగతిలో సీటు సాధించాడు. జగద్వీప్న ను గ్రామస్థులతో పాటు పాఠశాల ఉపాధ్యా బృందం అభినందించారు.



## యస్.బి.ఐ.టి.లో ముగిసిన ఐడియాతాన్ వర్క్ షాప్..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్):** ప్రస్తుతం చేసే ఆలోచనలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల లో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఐడియాతాన్ వర్క్ షాప్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రానున్న తరం పూర్తిగా మానవ మేధస్సు పైనే ఆధారమై ఉందని, వినూత్న ఆలోచనలు చేయనిదే భవిషత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని తెలిపారు. ఆర్.డి.ఐ.వో వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యకలాపాలకు విద్యార్థుల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలకు కార్యరూపం ఇచ్చారని, వారి ఆలోచనలను ఎక్స్పో రూపంలో ఈ రోజు ప్రదర్శించారని వారు తెలిపారు. మొత్తంగా 47 కొత్త ఆలోచనలను ప్రదర్శింగా, ప్రతిభ కనబరచిన విజేతలకు బహుమతులు అందించినట్లు వారు తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి వర్క్ షాప్ లు ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాప్కు కొనసాగింపుగా త్వరలో హేక్ థన్ రూపంలో ఈ ఆలోచనలకు ఒక రూపం కల్పిస్తామని వారు తెలిపారు. ఎంపిక చేసిన విద్యార్థులకు అప్రెంటిస్ శిక్షణను ఇచ్చి జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఐవో సి.ఈ.ఓ. ఎస్. కార్తిక్, ఎన్. శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటుగా కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇన్ చార్జిలు డా" యన్. శ్రీనివాసరావు, డా" స్ఫూర్తి, డా" మెర్లిన్ లిండా, డా" సుధీర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బ నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గోడ ప్రతిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**- ఎండల తీవ్రత దృశ్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి జి జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అల**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.01/అక్షరం న్యూస్ :** వడ దెబ్బ నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ,కుటుంభ సంక్షేమ శాఖ మరియు ఎన్. హెచ్.ఎం ఆధ్వర్యంలో జారి చేసిన గోడ ప్రతిని సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడ దెబ్బ నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య , కుటుంభ సంక్షేమ శాఖ మరియు ఎన్. హెచ్.ఎం సూచించిన విదంగా ఎండాకాలం లో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత దృశ్యా మధ్యాహ్నం12 నుంచి 4 గం వరకు బయటకు రాకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అల కోరారు. ఎండల తీవ్రత దృశ్యా ప్రతి ఒక్కరూ వదులుగా ఉండే దుస్తులను ధరించాలని ,తలకు సూర్యరశ్మి నేరుగా తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎక్కువ నీరు తాగాలని ,కూల్ డ్రింకు ,ఆల్కహాల్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా వడ దెబ్బ లక్షణాలు కనపడితే దెగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కానీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తక్షణ వైద్య సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.వి.ఎల్.శిరీష ,డి.సి.హెచ్ ఎస్ రవిబాబు, డీఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక ఉత్పత్తి లో సింగరేణి రికార్డు సాధించడం పట్ల సిఎండిని సన్మానించిన అధికారుల సంఘం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 1/అక్షరం న్యూస్:** ఈ సంవత్సరపు బొగ్గు ఉత్పత్తి.లక్ష్యం 70.మిలియన్ టన్నులు సాధించటం తో పాటు అదే స్థాయిలో 700 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి రికార్డు సృష్టించిన సందర్భంగా గౌరవ సి అండ్ ఎండి.ఎన్.బలరాం ఐ ఆర్ఎస్ ని అధికారుల సంఘము హైదరాబాద్ ఆఫీసులో సోమవారం కలసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘము అధ్యక్షుడు టి.లక్ష్మీ పతి గౌడ్.,పి.నర్సింహులు జనరల్ సెక్రెటరీ,.పోనుగోటి శ్రీనివాస్,వైస్ ప్రసిడెంట్,కిరణ్ రాజ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ.,అదికారులు పి.మోహన రావు,డా.విష్ణు,.మదార్ లు, హైదరాబాద్ ఆఫీసులో కలిసి అభినందనలు తెలిపారు.అలాగే సంస్థ డెరెక్టర్లు డి.సత్యనారాయణ,డైరెక్టర్(ఈ అండ్ యం),ఎన్.వి.కె శ్రీనివాస్, డైరెక్టర్(పా%ఒ% ఆపరేషన్స్).,జి.వెంకటేశ్వర్ రెడ్డి (పి.పి) ని,ఆల్విన్.ఇ.డి.(కోల్ మూవ్ మెంట్) ని కలసి అభినందించారు.ఈ సందర్భంగా అధికారులకు సంబందించిన సమస్యలు సీ అండ్ ఎండి దృష్టి కి తీసుకొని వెళ్లగా లాప్ టాప్.లు ఇవ్వటం తో పాటు,ఐఐటి/ఐఐఎం ఫీజ్ రీ యింబర్స్ మెంట్,వర్తింపచేయాలని.చేయాలని ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన గుగులోత్ బావ్ సింగ్ - విజయల కూతురు ఐశ్వర్య- లోకేష్ ల వివాహానికి డిసిసి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లాల్ సింగ్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు గుగులోతు బాసూ, గుగులోతు కిషన్, తిమట్ల అనిల్, గుగులోతు రాకేష్, జటోత్ రామ, జాటోతు శ్రీ రామ్, గుగులోతు క్రిష్ణ, జాటోతు సుక్కో, కనబోయిన బిక్షం, కుర్సం రవి, కూర్సం రామమూర్తి, కనబోయిాన వెంకట్రం, గుగులోతు పంతులు, గుగులోతు వస్త్రం, ముత్తెబోయిన సురేష్, ముత్తెబోయిన సత్యనారాయణ, కురసం నాగేశ్వరరావు, గుగులోతు లచ్చిరాం, గుగులోతు కృష్ణ, గుగులోతు రమేష్, కురుసం సుధాకర్, గుగులోతు సక్రు, గుగులోతు రామారావు, ముత్తెబోయిన నాగరాజు, తిమ్మట్ల వెంకన్న, బోల్ల కృష్ణ, మేకల మల్లికార్జునరావు, గూగుల్ ఎర్త్ సందీప్, బానోతు సక్రు, బానోత్ రాజు, గుగులోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరాకు కార్యాచరణ రూపకల్పన







**- త్రాగునీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం**
**- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలులి**
**- పాఠశాలలో మౌళిక వసతుల పనులు సకాలంలో పూర్తి చేయాలి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్ -01/అక్షరం న్యూస్:** రానున్న రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి, జనావాసానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, అదనపు కలెక్టర్ వేణుగోపాల్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ..వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండి, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల, గ్రామ స్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు.

**నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుంది..**

రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రతి రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులను సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతి రోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యం తో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.

**పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణ చేయాలి**

జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణ చేసి, క్షేత్ర స్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో, పాఠశాల నిర్వహణ కమిటీలతో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలు ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.

**- ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని**

ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇంకా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు .

**అధిక ఉష్ణోగ్రతల దృశ్యా అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

త్రాగునీటి సరఫరా అంశాన్ని పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని, జిల్లాలో సజావుగా త్రాగునీటి సరఫరా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, త్రాగునీరు అందాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల జిల్లాలో 697 పాఠశాలల్లో అన్ని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సీఎంఆర్ కు సంబంధించి రైస్ మిల్లులను తనిఖీ చేసి నివేదికలు అందజేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో ఉన్న ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఎంపీడీవో, శ్రీధర్ కార్యాలయాల్లో త్రాగునీరు కేంద్రాలు ప్రారంభించాలని, వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేసి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్డాక్టర్ ప్రియాంక అల ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎస్ ఈ ఇరిగేషన్ వెంకటేశ్వర రెడ్డి,సి పి ఓ శ్రీనివాసరావు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శిరీష , డి సి హెచ్ ఎస్ రవిబాబు, డీఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి రుక్మిణి,జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ , ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ తిరుమలేష్ , జిల్లా సహకార శాఖ అధికారి కుర్షిద్ , మరియు అని మున్సిపాలిటీల కమిషనర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రామగుండం మండలం విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాజయ్య







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 1/అక్షరం న్యూస్:** ఉమ్మడి రామగుండం మండల విద్యాధికారిగా పదవిబాధ్యతలు చేపట్టిన ఆరెపల్లి రాజయ్య. రామగుండం పట్టణం లోని ఎమ్ అర్ సి భవన్ లో రాజయ్య సోమవారం ఎమ్ ఈ వో గా ఇంచార్జి ఎంఈఓ గా బాధ్యత లు చేపట్టారు. ఇటీవల ఉమ్మడి రామగుండం ఎమ్ ఈ వో గా పనిచేసిన పి.సంపత్ రావు పదవి విరమణ పొందారు.దాంతో పెద్దపల్లి డి ఈ వో ఓదెల మండలం ఎమ్ ఈ వో గా పనిచేస్తున్న రాజయ్య ను ఉమ్మడి రామగుండం కు ఇంచార్జి ఎమ్ ఈ వో గా నియమించారు. గోదావరిఖని ప్రాంతం లో రాజయ్య ప్రభుత్వ ఉద్యోగం రాక ముందు పలు ప్రయివేట్ పాఠశాల లో కూడా పనిచేశారు.ఇదిలా ఉండగా రాజయ్య మిత్రబృందం, ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయులు గా, ఉపాధ్యాయ సంఘాలబాద్యులు రాజయ్య ను మార్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, స్వీట్ తినిపించారు ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పి జి ఎచ్ ఎమ్ జింక మల్లేష్,బసంత్ నగర్ జడ్ పి ఎచ్ ఎస్ పి పి ఎచ్ ఎమ్ గాయత్రి,స్కూల్ అసిస్టెంట్లు తాండ్ర ప్రేమ్ కుమార్, జొన్నల రవీందర్ అంజన్ కుమార్ ఎస్ జి టీ లు తాళ్లపల్లి రమేష్, పులిపాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా నేరెళ్ల శ్రీనివాసరావు...







**- జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన చింత నిప్పు వెంకట్..**

**ఖమ్మం లీగల్, తల్లాడ ఏప్రిల్ 1 (అక్షరంన్యూస్):** ఖమ్మం బార్ అసోసియేషన్ కు గత నెల లో జరిగిన ఎన్నికల్లో ఖమ్మం పట్టణం నకు చెందిన నేరెళ్ళ శ్రీనివాసరావు బారి మెజారిటీ తో గెలుపొందారు. గత నెల లో జరిగిన ఎన్నికల లో మొత్తం ఓటర్ లు 946 గాను 757 మంది ఓటర్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే రోజు ఓట్లు లెక్కింపు సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాలు మేరకు ఓట్లు లెక్కింపు పక్రియ ను నిలిపి వేశారు. నిన్న బార్ కౌన్సిల్ ఆదేశాలు మేరకు మధ్యాహ్నం ఓట్లు లెక్కింపు పక్రియ ను ప్రారంభించి ఫలితాలు ను ఎన్నికల అధికారులు ప్రకటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా నేరెళ్ళ శ్రీనివాసరావు తమ సమిప ప్రత్యర్ధి కన్నెబోయిన నాగేశ్వరరావు పై 352 ఓట్ల మెజార్టీతో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా చింతనిప్పు వెంకటేశ్వరరావు 289 ఓట్ల మెజార్టీతో గ్రంథాలయ కార్యదర్శిగా కన్నెగంటి గోపి 21 స్వల్ప ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మిగిలిన పోస్ట్ ల కు గత నెలలో నే ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడు గా కె. ఉపేంద్ర రెడ్డి జాయింట్ సెక్రటరీ గా కండే వెంకటేశ్వరరావు, కోశాధికారి గా ఎజ్జగాని శ్రీనివాసరావు, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి గా అలవాల యుగంధర్ రావు, మహిళా ప్రతినిధి గా తన్నీరు లలిత లు ఏకగ్రీవంగా ఎన్నికైనారని బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు న్యాయాధికారులను కలిశారు. సోమవారం సాయంత్రం ఎన్నికల అధికారి లు నూతన కార్యవర్గ సభ్యులు తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారులు గా మారగాని శ్రీనివాసరావు , కూరపాటి శేఖర్ రాజు , రాయల పావెల్ లు ఎన్నికల అధికారులు గా వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులు కు పలువురు సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609